జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 95 విశాఖపట్నం సోమవారం 20 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00



## అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా బహుజన హితమే లక్ష్యంగా..

# స్నేహక్లబ్ సేవలు అసామాన్యం

## విశాఖ డి ఐ జి రంగారావు





విశాఖపట్నం(ప్రజాపాలన ప్రతినిధి) : అంబేద్కర్ అంటేనే జ్ఞానం, ఆలోచన, స్ఫూర్తి అని ఇవన్నీ రూపాంతరం చెందితే శివభాగ్యారావు అన్నారు విశాఖ రేంజ్ డి ఐ జి రంగారావు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో ని వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో జంగాలయ్య అధ్యక్షతన జరిగిన స్నేహ సంస్థల 20 వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్, అతిథులుగా స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, పి.ఎం.రాజు,కె.బి.లూ, టి.రజనీ కాంత్, ఎ. తిమ్మారావు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన అనంతరం ప్రారంభమైన కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ బహుజనులకు, పేదప్రజలకు సేవ చేస్తూ ఒక వ్యవస్థ ను 20 ఏళ్ల పాటు నడపడం చాలా గొప్ప విషయం అన్నారు. పే బ్యాక్ టు సొసైటీ కాన్సెప్ట్ తో స్నేహ సంస్థలు పేదప్రజలకు ఎన్నో సేవాకార్య క్రమాలు నిర్వహిస్తున్నార న్నారు. క్రింది స్థాయి ఉద్యోగుల లో ఎక్కువ శాతం బహుజనులే ఉ న్నారని,అవుట్ సోర్సింగ్ పేరుతో వారు అవి కోల్పోకుండా బహుజన సంస్థలు పోరాడాలని అన్నారు. స్వతంత్రంగా బతకడం గొప్ప విషయం అని,బహుజనులు స్వ యం ఉపాధి సామర్థ్యం పెంచుకుని స్వతంత్రంగా బతికేలా స్నేహ సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు.

**జమ్మన ప్రసన్నకుమార్ మాట్లాడుతూ...**

అంబేద్కర్ స్ఫూర్తితో 20 సంవత్సరాలుగా ఒక వ్యవస్థ ను నడపడం చాలా కష్టం అన్నారు. వెనక వేయినోళ్లు

(మిగతా 2లో..)

## పటేల్ బతికుంటే మరింత ముందుగానే..

# గోవాకు విముక్తి



పనాజీ: మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ బతికుంటే గోవాకు ఇంకాస్త ముందుగానే లభించేదని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. పనాజీలో నిర్వహించిన గోవా 60వ లిబరేషన్ డే వేడుకల్లో పాల్గొన్నారు మోడీ. స్వాతంత్ర్య సమరయోధులు, ఆపరేషన్ విజయ్ లో పాల్గొన్న జవాన్లను సన్మానించారు. అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆజాద్ మైదానంలో అమరవీరులకు నివాళు లర్పించారు ప్రధాని మోడీ. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఎక్కువ కాలం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటికీ గోవా భారతీయతను కోల్పోలేదన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. అలాగే భారత్ కూడా గోవాను మరిచిపోలేదని చెప్పారు. కొద్దికాలం క్రితం తాను వాటికన్ సిటీ వెళ్లినప్పుడు పోప్ ఫ్రాన్సిస్ ను కలసి భారత్ కు ఆహ్వానించిన విషయం గుర్తు చేశారు. భారత్ కు రావాలనే ఆహ్వానం తనకు వచ్చిన అతిపెద్ద గిఫ్ట్ అని పోప్ చెప్పారని మోడీ తెలిపారు. మాజీ సీఎం మనోహర్ పారికర్... తన జీవితాన్ని గోవాకు అంకితం చేశారని చెప్పారు.

## ప్రభుత్వం దిగిరాకపోతే ఏ క్షణమైనా మళ్లీ ఉద్యమం: బొప్పరాజు



విజయవాడ: ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏసీబీ కేసులకు బయపడేది లేదని తేల్చి చెప్పారు. ఏ క్షణమైనా ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని మళ్లీ ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. తాను కోట్లు సంపాదించలేదని... ఉద్యోగులు తమను నమ్మాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## ఐఆర్‌సిటిసి మాదిరిగా సినిమా టిక్కెట్లు





అమరావతి: సినిమా టికెట్ల విక్రయాల విషయంలో జగన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కంపెనీ ద్వారానే ఆన్‌లైన్ సినిమా టికెట్లను అమ్మాలని ఏపీ ప్రభుత్వం జీవో 142ని ఆదివారం జారీ చేసింది. అసెంబ్లీలో చేసిన చట్ట సవరణ ప్రకారం ఈ జీవోని అమల్లోకి తీసుకొస్తున్నట్లు చెప్పింది. ఇప్పటి నుంచి ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాల బాధ్యతలను ఏపీ ఎఫ్డీసీకి (ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటివరకూ పేటీఎం, బుక్ మై షో, వంటి వాటి ద్వారా ఆన్‌లైన్‌లో టిక్కెట్ల అమ్మకాలు జరుతున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఐఆర్‌సిటిసి మాదిరిగా త్వరలో ప్రభుత్వం సినిమా టికెట్ల విషయంలో ప్రత్యేక వ్యవస్థని ఏర్పాటు చేస్తోందని జీవోలో పేర్కొంది.

## స్వర్ణముఖి నదిలో ముగ్గురు చిన్నారుల గల్లంతు



తిరుపతి: స్వర్ణముఖి నదిలో నలుగురు చిన్నారులు గల్లంతవ్వగా, ఒకరిని స్థానికులు రక్షించారు. గల్లంతైన మరో ముగ్గురు ధోని(17), గణేష్(15), యుగంధర్(14) కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నికిత్ సాయి అనే బాలుడు సురక్షితంగా బయటపడ్డాడు. రేణిగుంట మండలం జీ పాలెం వద్ద ఘటన చోటుచేసుకుంది. హరిజనవాడకు చెందిన చిన్నారులుగా గుర్తించారు.

ఘటనపై మంత్రి పెద్దిరెడ్డి ఆరా..

చిన్నారుల గల్లంతుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరా తీశారు. ఇంఛార్జ్ కలెక్టర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేతో మాట్లాడారు. గల్లంతయిన చిన్నారులను రక్షించేందుకు తక్షణం గజ ఈతగాళ్లను రంగంలోకి దించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై సీఎంఓ కార్యాలయం వివరాలు సేకరించింది. సంఘటన స్థలానికి చేరుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి.. ముగ్గురు యువకులు గల్లంతు కావడం బాధాకరమన్నారు. గల్లంతైన వారి కోసం ప్రత్యేక బలగాలు పిలిచామన్నారు.


## కిడాంబి శ్రీకాంత్‌కు జగన్ అభినందనలు



అమరావతి: స్పెయిన్‌లోని హుయెల్వాలో ఆదివారం జరిగిన బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సింగిల్స్ ఫైనల్లో సిల్వర్ మెడల్ సాధించిన కిడాంబి శ్రీకాంత్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన తొలి భారతీయుడిగా కిడాంబి శ్రీకాంత్ సాధించిన ఘనతకు రాష్ట్ర ప్రజలతో పాటు యావత్తు దేశం గర్విస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఉజ్వలమైన కెరీర్‌తో పాటు మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

గవర్నర్ అభినందనలు

బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సింగిల్స్ ఫైనల్లో సిల్వర్ మెడల్ సాధించిన కిడాంబి శ్రీకాంత్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు. కిడాంబి శ్రీకాంత్ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ మేరకు రాజ్ భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.



## అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా బహుజన హితమే లక్ష్యంగా..

# స్నేహాక్లబ్ సేవలు అసామాన్యం

(మొదటిపేజీ తరువాయి)




మాట్లాడినా మన గమనం గమ్యం వైపే ఉండాలన్న ఆశయం తో శివ భాగ్యారావు బహుజనులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. విభిన్న వ్యక్తుల సహకారంతో ,అంబేద్కర్ స్ఫూర్తి తో స్నేహా క్లబ్ ను ముందుకు తీసుకు వెళ్లడంలో బహుజనులందరూ వెన్నుదన్నుగా నిలవాలన్నారు.




**కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ..**

కోవిడ్ సమయంలో గొప్ప గొప్ప బహుజన నాయకులను పోగొట్టుకున్నా మని వారి ఆత్మశాంతి కొరకు ఒక నిమిషం సభికులతో మౌనం పాటిం చారు.అనంతరం మాట్లాడుతూ 18 మార్చ్ న అంబేద్కర్ జీవితంలో జరిగిన ఘటనే స్నేహా క్లబ్ స్థాపించడానికి ప్రేరణ అన్నారు. తల్లిదండ్రుల ఆస్తులు పంచుకోవడానికి కాకుండా ఆశయాలు పంచుకోవడానికి ముందుం డాలన్నారు. 12కోట్ల రూపాయలను పేద పిల్లల చదువులకొరకు ఖర్చు పెట్టటం ఆనందకరం అన్నారు. స్నేహా ఎల్లకాలం ఉండాలనే ఉద్దేశ్యం తో 16 సంస్థలను అనుబంధంగా ఏర్పాటు చేసి సోషల్ ఇంజనీరింగ్ కాన్సెప్ట్ ద్వారా లాభాలను స్నేహా క్లబ్ ద్వారా పేద ప్రజలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.పల్లెటూరి నుండి పట్టణానికి వచ్చేవారికి ఉపయోగపడేలా ఒక పది రూపాయల ఖర్చు తో రోజంతా ఉండేలా స్నేహా డార్మిటరిని నెలకొల్పామని అది ఇప్పుడు దీన పరిస్థితుల్లో ఉందని దానిని పునర్నిర్మాణంలో తోడ్పాటు అందించాలని ఎన్నో ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఇండియాలో వికేంద్రీకరణ పద్ధతిలో మొదటిసారిగా ఒక వ్యక్తి ఒక నియోజకవర్గానికి యజమానిని చేస్తూ మాస్టర్ కీ ఛానల్,ప్రజాపాలన పత్రిక స్థాపించామన్నారు. స్నేహా గ్రూప్ మెంబర్లుగా 2 లక్షల 50 వేల మంది చిన్న,మధ్య తరహా ఉద్యోగులు ఉన్నారన్నారు. విశాఖపట్నం స్నేహా క్లబ్ కు జన్మభూమి లాంటిదన్నారు.అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకాలు గా స్నేహా క్లబ్ ముందుకు సాగుంతుం దన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో అతిథులు,వక్తలు ప్రసంగించగా పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు.

## రైతుబిడ్డ ఎమ్మెల్యే కావటం చీరాల రైతుల అదృష్టం : ఆర్.బి.కె.అడ్వైజరీ బోర్డు చైర్మన్ కావూరి రమణా రెడ్డి



చీరాల(ఒంగోలు) : రైతుల కష్టాలు తెలిసిన, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని నమ్మిన, కరణం బలరాం వంటి రైతుబిడ్డ ఎమ్మెల్యేగా దొరకడం, చీరాల రైతుల అదృష్టమని, ఆర్ బి కె అడ్వైజరీ బోర్డు చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు.గుంటూరులో ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో, నూతన వ్యవసాయ విధానం పై, రాష్ట్ర స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా, ఆర్ బి కె చైర్మన్లు సలహా మండలి చైర్మన్లు, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది సమావేశానికి హాజరుకాగా, చీరాలమండలం నుండి మండల సలహామండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు. సదస్సులో నూతన వ్యవసాయ యంత్ర పరికరాలు, నూతన విత్తనాలు మరికొన్ని వ్యవసాయ విధానాలను స్టాల్స్ రూపంలో వివరించారు.అనంతరం యంత్రాలు పరికరాలను, ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ, రైతాంగ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి, నిరంతరం రైతుల సంక్షేమం కోరే, రైతు బిడ్డ కరణం బలరాం చీరాలకు ఎమ్మెల్యే కావడంతో, రైతులు సంతోషంగా ఉన్నారని, వ్యవసాయం ఆనందంగా చేస్తున్నారని పేర్కొన్నారు.అటువంటి ఎమ్మెల్యేతో పాటు, ఆర్.బి.కే చైర్మన్గా రైతులకు సేవచేసే అవకాశం దొరకడం, అదృష్టంగాభావిస్తున్నానని స్పష్టం చేశారు. ఆయన వెంట చీరాల ప్రాంత రైతులు ఉన్నారు.

## హేమంత్ కుమార్ సేవాగుణాన్ని ప్రశంసించిన రోటరీ సభ్యులు



చీరాల(ఒంగోలు) : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, వాడరేవు అడవివల్లెపాలెంలోని శ్రీరామ వానంన సహ్యాద్రిఆశ్రమం నందు, కీ.శే. బండారుపల్లి వెంకటేశ్వరరావు, అడ్వొకేట్, భార్య అచ్చమాంబ జ్ఞాపకార్ధం కుమారుడు, ప్రముఖ న్యాయవాది, రోటరీ సభ్యుడు, బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.30,000//-లు విలువగల,10 సిమెంట్ బెంచిలను ఇచ్చారని, గతంలో కూడా చాలాసార్లు క్లబ్ నిర్వహించే, సామాజిక సేవా కార్యక్రమాలకు, ధనరూపేణా, చాలా సహాయం చేశారని, హేమంత్ కుమార్ సేవాగుణాన్ని ప్రశంసించారు. భవిష్యత్‌లో రోటరీ క్లబ్ ద్వారా, అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, యం.వి.రామారావు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బి.హేమంత్ కుమార్, చీరాల గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సి.ఈ.ఓ వలివేటి మురళీ కృష్ణ, గుర్రం రాఘవరావు, అనభం వెంకట సాంబశివరావు, ఆలపాటి మధుసూదనరావు, జి.మోహనరావు, ఆశ్రమ నిర్వాహకురాలు సుమంగళి తదితరులు పాల్గొన్నారు.

## తెగులు పేరే తెలియనివారు.., రైతుల బాధలు ఎలా తీరుస్తారు...?

పర్చూరు(ఒంగోలు) : తెగులు పేరే తెలియనివారు.., రైతుల బాధలు ఎలా తీరుస్తారు...? అని, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ తీరును ఎద్దేవా చేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పర్చూరు నియోజకవర్గ పరిధిలో తెలుగు రైతు కమిటీ వారు పరిశీలించారు.పర్చూరు నియోజకవర్గం లోని పూసపాడు గ్రామంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న మిరప పంటను రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కమిటీ పార్లమెంట్ కమిటీ బృందం పరిశీలించారు.పూసపాడులో పంటల పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ, మిరప పంటలకు ఆశించిన తెగులు పేరు కూడా చెప్పలేని స్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉందని ప్రభుత్వ తీరును ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల పేరిట రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టివేశారు అన్నారు.నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కూడా, మొక్కుబడిగా తప్ప, ముఖ్యమంత్రి జగన్ కనీస శ్రద్ధ చూపకపోవడం కడు శోచనీయం అన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు, తెలుగుదేశం పార్టీ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. రైతులను ఆదుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఉద్యమిస్తామన్నారు.

# "హిందూ ..ముస్లీం ఐక్యత" పుస్తక ఆవిష్కరణ











విశాఖపట్నం , డిసెంబర్ 19 ( ప్రజాపాలన ప్రతినిధి )సయ్యద్ నజీర్ అహ్మద్ రచించిన ( భారత స్వా తంత్ర సంగ్రామం లో అసువులు బాసిన అపూర్వ స్నేహితులు పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్‌బి అస్ఫాక్ ఖాన్ జీవిత చరిత్ర) హిందూ ..ముస్లీం ఐక్యత" అనే పుస్తకాన్ని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS) జాతీయ కన్వీనర్ డా. కె.శివ భాగ్య రావు గారు ఆవిష్కరించారు.. విశాఖ పట్నం డా.వైవిఎస్ ఆడిటోరియం లో స్నేహ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ 21 సంవత్సరాల వార్షోత్సవాల్లో భాగంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్ర ప్రదేశ్ ఇంఛార్జి గూడూరు సీతామహాలక్ష్మి. బహుజన అధ్వర్యంలో లో జరిగిన ఈ కార్యక్రమం లో ఫసిద్దిన్,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు పుస్తకాన్ని పరిచయం చేశారు..అలాగే సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు ట్రస్టీ కె.త్రిపుర సుందర రావు మరియు షేక్ సమీరా రాష్ట్ర ఎన్జీవోల సంఘం ఉపాధ్యక్షురాలు కూడా పాల్గొని హిందూ..ముస్లీం ఐక్యత గురించి ప్రసంగించారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించినా పట్టించుకోరేం..?!



పర్చూరు(ఒంగోలు) : థర్డ్ వేవ్ రానీ, ఒమిక్రాన్ కేసులు పెరగనీ ...ఎవరెలా చస్తే నాకేంటి అన్నట్టు ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం బాధాకరమని, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి. సాంబశివరావు విమర్శించారు.రాష్ట్రంలో ఒమిక్రాన్ కేసు నమోదైనా, ముఖ్యమంత్రిలో చలనం లేకపోవడం బాధ్యతారాహిత్యం కాదా? ఇప్పటికే తన అసమర్ధత, చేతకానితనంతో కరోనా ఫస్ట్, సెకండ్ వేవ్ లలో భారీ ప్రాణనష్టానికి కారణమయ్యారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యం కారణంగా దేశంలోనే రోజువారీ కేసులనమోదులో 5వ స్థానంలో,వ్యాక్సినేషన్‌లో 10వ స్థానంలో మన రాష్ట్రం నిలిచింది. కరోనా పరీక్షలు, టీకా పంపిణీలో రికార్డులు సృష్టించామని, ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. చాలా చోట్ల రెండో డోసు వేయకుండానే,వేసినట్టు మెసేజ్‌లు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు? రోజువారీ ప్రభుత్వబులిటెన్లలో వ్యాక్సిన్‌వివరాలు ఎందుకు పొందుపరడం లేదు? 2022, జనవరిలో ఒమిక్రాన్ తీవ్రం కావచ్చని, వైద్యవ్యవస్థపై దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని,ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించినా,ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో సరిపడా మందులు కూడా లేక రోగులను ప్రైవేటు ఆస్పత్రులకు, రిఫర్ చేస్తున్న దుస్థితికి ఈ ప్రభుత్వం కారణం కాదా? యువతను నాశనం చేసే గంజాయి అమ్మకాలు ఎలా పెంచాలి, జనాన్ని మద్యం మత్తులో ఎలా ముంచాలి, పన్ను పోటుతో మధ్య తరగతి రక్తం ఎలా పీల్చాలి అనే అంశాలపై, ప్రతిరోజూ సమీక్షా సమావేశాలు నిర్వహించే ముఖ్యమంత్రికి, ఒమిక్రాన్ తీవ్రతపై సమీక్షించే తీరిక లేదా? అవినీతి సొమ్ముతో గల్లా పెట్టె నింపుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై ఎందుకు లేదు? విదేశీయుల నుంచి ఒమిక్రాన్ రాకుండా, పొరుగు రాష్ట్రాలు ముందుజాగ్రత్త చర్యల్లో పరుగులు పెడుతుంటే, ఏపీప్రభుత్వం మాత్రం ప్రశ్నించే వారిపై, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపడంపైనే దృష్టి పెడుతోందని ఆరోపించారు. ప్రతిరోజూ మన రాష్ట్రానికి 2500మందికి పైగా విదేశీయులు వస్తుండగా, వారికి ఎయిర్ పోర్టుల్లోనే పరీక్షలు నిర్వహించే వ్యవస్థ, మన దగ్గర లేదంటే వైద్య ఆరోగ్యశాఖ ఎంత వైఫల్యం చెందిందో అర్థం చేసుకోవచ్చు. విమానాశ్రయాల్లో కేవలం ఒక్కో మెడికల్ టీమ్‌నే ఏర్పాటుచేసి, చేతులు దులిపేసుకున్నారన్నారు. విదేశీ ప్రయాణికుల టెస్టు రిపోర్ట్ తేల్చే,జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేయడంలో, జాప్యానికి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం కాదా?, మరోవైపు కొవిడ్ మృతులకుటుంబాలకు, అందించే రూ.50,000 పరిహారానికి, వైసీపీ ప్రభుత్వం సవాలక్ష కొర్రీలు పెడుతోందని ఆరోపించారు. బాధితులు ఇచ్చే దరఖాస్తులకు మునుపెన్నడూ లేని ఆంక్షలు పెట్టడంతో, మొత్తం పరిహార ప్రక్రియే ప్రహసనంగా మార్చేశారని ఆరోపించారు. కిందిస్థాయిలో డెత్ సర్టిఫికెట్ కావాలంటే, రూ.10వేలు డిమాండ్ చేస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నా, వైద్యశాఖాధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన నిర్లక్ష్యం వీడి, ఒమిక్రాన్ కేసులు నమోదు కాకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ప్రజలు తిరగబడి, తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడించడం ఖాయమని, టీడీపీ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు హెచ్చరించారు.

## రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం,తెలుగుదేశం పార్టీ తోనే మైనార్టీల అభివృద్ధి

పర్చూరు(ఒంగోలు) : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం తెలుగుదేశం పార్టీ తోనే మైనార్టీ వర్గాల అభివృద్ధి సాధ్యమని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు, ఆదివారం బాపట్ల పార్లమెంట్ మైనార్టీ సెల్ నూతన అధ్యక్ష కార్యదర్శులను నియమించారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా, బాపట్ల నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ ఖాసీం, ప్రధాన కార్యదర్శిగా పర్చూరు నియోజకవర్గం, కారంచేడు మండలం కారంచేడు కు చెందిన షేక్ హుస్సేన్ సాహెబ్ లను, నియమించినట్లు ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ,అన్ని కమిటీలను నియమిస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మైనారిటీ వర్గాలకు, అన్ని రంగాలలో అభివృద్ధి చెందారన్నారు.





మైనారిటీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. నూతన కమిటీ పార్టీ పునర్నిర్మాణంతో పాటు, మైనార్టీ సెల్ బలోపేతానికి పాటుపడాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం అన్నారు. మైనారిటీలకు సముచిత స్థానం కల్పించడమే, తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు. ముస్లిం వర్గాలకు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింలకు అన్ని విధాల అండగా నిలిచిందన్నారు.

- సాంస్కృతిక విభాగం అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్న
- శుభాకాంక్షలు తెలిపిన పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

తెలుగుదేశం పార్టీ అనుబంధ సాంస్కృతిక విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లను నియమిస్తూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీచేశారని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్‌అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరిసాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకినియోజకవర్గానికి చెందిన గోవాడ.శ్రీకాంత్‌ను బాపట్ల పార్లమెంట్‌అధ్యక్షుడిగా, చీరాల నియోజకవర్గానికి చెందిన మల్లవరపు శ్రీనివాసరావు ను ప్రధానకార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.నూతన అధ్యక్ష,ప్రధానకార్యదర్శులకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్టీ అభివృద్ధి కోసం, సాంస్కృతిక విభాగం పనిచేయాలన్నారు. పార్టీతో పాటు సాంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. కళల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, నోట్ బుక్స్, పంపిణీ

### త్వరలో పాఠశాలకు ఎల్.యి.డి. ప్రొజెక్టర్ కూడా, అందజేస్తామని హామీ




వేటపాలెం(ఒంగోలు) : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయతీ, రోశయ్య కాలనీ, ప్రతిభా నగర్ లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థి, విద్యార్థినులకు పచ్చిపులుసు పవిశ్న పుట్టినరోజు సందర్భంగా, తండ్రి కిరణ్ కుమార్ ఆర్థిక సహకారంతో, స్కూల్‌బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నులు, రబ్బర్లు, స్వీట్, హాట్ పంపిణీ చేశారు.త్వరలో పాఠశాలకు ఎల్.యి.డి. ప్రొజెక్టర్ కూడా, అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు.దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, యం.వి. రామారావు, హెడ్ మాస్టర్ కె. అశోక్ బాబు, ముద్దన రాజ వర్ధనరావు, బాల, బాలికలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు డిసెంబర్ 19(ప్రజా పాలన ప్రతినిధి) : మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో శనివారం అర్ధరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిపూడి మరియదాసుకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆదివారం గ్రామానికి చేరుకుని అగ్నికి ఆహుతైన గృహాన్ని పరిశీలించారు. వారికి నగదు సహాయాన్ని ప్రకటించారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి నూతన గృహం నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. యాభై కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అగ్నిప్రమాద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు, వైస్సార్సీపీ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గ దర్శకాలు: మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి )మండలంలోని తాతపూడి గ్రామంలో, చిలకలూరిపేట మండల ప్రధాన కార్యదర్శి బడుగు జాకోబ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమి క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరయిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గ దర్శకాలని పేర్కొన్నారు. 'క్రైస్తవ సోదరులందరికీ సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించారు అని పేర్కొన్నారు. ధర్మం కోసం అడుగులు వేసే ఎవరైనా సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తారనేది క్రీస్తు జీవితం ద్వారా మనకు తెలుస్తుందని, సత్యాన్ని మానవాళికి ప్రకటించడంతో శాంతి, సహనాలను ప్రభువు ఎప్పుడూ విడిచిపెట్టలేదని చెప్పారు. క్రీస్తు అందించిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి, ప్రపంచశాంతికి సర్వమానవాళి సౌభ్రాతృత్వానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, పాటల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేళ్ళ సుబ్బారావు, జవ్వాజి మదన్ మోహన్, ఇంటూరి శేషగిరి, పిల్లి కోటి, మానం రాజేష్, బొప్పూడి రాజ, శానం శ్రీను, మైల గణేష్, రామయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాస్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహణ.



చిలకలూరిపేట:((ప్రజాపాలన ప్రతినిధి)జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పట్టణం, సంజీవ నగరం , అంబేద్కర్ విగ్రహం నందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ డిజిటల్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైయస్సార్సీపి పార్టీకి ఓట్లు వేసి 22 మంది పార్లమెంటు సభ్యులను , 151 అసెంబ్లీ సీట్లను గెలిపిస్తే, గెలిచిన అభ్యర్థులు వారి వారి వ్యాపారాలు చూసుకుంటున్నారు తప్ప ఆంధ్రుల ఆత్మ గౌరవం విశాఖ ఉక్కు ని కాపాడే దిశగా ఆలోచన, ప్రయత్నం చేయడం లేదని అన్నారు. నిన్న జరిగిన డిజిటల్ క్యాంపెయిన్ 600 మిలియన్ల ట్వీట్స్ తో జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని, ఇకనైనా పార్లమెంటులో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాటం చేయాలని అన్నారు. ఓట్లు వేసిన ప్రజలు తమ పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి సుభాని,మునీర్, కాకుమాను రమేష్, అచ్చు కోలాబ బ్రహ్మ స్వాములు,మల్ల కోటి, ,అమరేశ్వరి,భాష, పెద్దింటి సుమలత,కోటేశ్వరమ్మ, నాగ వేణు,సాయి బుజ్జి, పసుపులేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# తాళాలు వేసిన జిల్లా ఆసుపత్రి








నరసరావుపేట. ప్రజాపాలన : పేరు జిల్లా ఆసుపత్రిని పేద ప్రజలకు వైద్యం అందడం లేదని ఎంతోమంది నిరుపేదలు రోగులతో బాధపడుతూ కార్పొరేట్ హాస్పిటల్లో చూపించుకో లేక ఇబ్బందులు పడుతుంటే నరసరావుపేట లింగంగుంట కాలనీ లో ఉన్న జిల్లా ఆసుపత్రి మూతపడటం చర్చనీయాంశంగా మారింది. నరసరావుపేట మండలం లింగంగుంట్ల పంచాయతీ పరిధిలో70 కోట్ల రూపాయలతో 200 పడకలతో సకాలసౌకర్యాలతో అన్నీ వసతులు ఉన్నప్పటికీ వైద్య అధికారుల నిర్లక్ష్య ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పేద ప్రజలు బాధపడుతున్నారు. ప్రవేట్ వైద్యాశాలల కు పోతుంటే పేద ప్రజల ప్రాణాలతో చే లగటం ఆడుతున్నారు .స్వయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన జిల్లా వైద్యశాల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారు చూడండి,, ఎంతోమంది కి కరోనా రోగులకు వైద్యని అందించి, ఈరోజు ఆసుపత్రి మూతపడింది కారణం, ఏమిటో ప్రజలకు అర్థం కావట్లేదు. ఇప్పటికైనా వైద్య అధికారులు నిర్లక్ష్యం విడి మూతపడా ఆసుపత్రిని తెర్చి పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యని అందించాలని ఎం ఎస్ ఐ ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. కరోనా కాలంలో ప్రాణాలను పణంగా పెట్టి వైద్య సేవలు అందించిన ప్రవేట్ సేవకులకు 8నెలల జీతాలు ఇప్పటి వరకు ఇవ్వలేదు అంటే వైద్య అధికారుల నిర్లక్ష్యం ఎలాగుందో అర్థం అవుతుంది,, పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యని దూరం చేసి ప్రవేట్ వైద్య శాల దోపిడీ కి సహకరిస్తున్నారు అని ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి ఆరోపించారు. నరసరావుపేట జిల్లా ఆసుపత్రి ఇంచార్జి ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదని తెలిపారు. నరసరావుపేట ప్రజాప్రతినిధులు వెంటనే ఆసుపత్రి లో వైద్యాసేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులను కలుపుకొని నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు,, ఈ కార్యక్రమం ఎంఐఎం పార్టీ నాయకులు మస్తాన్ వలి కరీముల్లా,, అమరావతి రజక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్ని ఆసుపత్రి ని పరిశీలించటం జరిగింది.

## గస్తీ పెంచుతాం.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.. దొంగల బెడద లేకుండా చూస్తాం

### గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి





నరసరావుపేట. ప్రజాపాలన :పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని పోలీస్ గస్తీ పెంచుతామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలో గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28వ వార్డులో శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డ్ లో దొంగల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, పోలీసుల బీట్లు కూడ పెంచుతామని హామీ ఇచ్చారు.రూ.3.48 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. అమృత్ పథకం కింద 1.20 కోట్లతో ఉదయాన్నే 5 గంటలకు నీరు వచ్చేలా చూస్తామని చెప్పారు. నియోజకవర్గంలో త్వరలోనే రోడ్లు అన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.అనేక కారణాల వల్ల పింఛన్ల రద్దైన వారికి పునరుద్ధరించి ధృవీకరణ పత్రాలను అందేశారు.వార్డు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కి స్థానికులు సమస్యలు విన్నవించుకున్నారు. అనేక కారణాల వల్ల పింఛన్లు అందని వారికి జనవరి మాసం నుంచి పింఛన్ అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు రాని వారికి రెండో విడద జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీలో పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. డ్రైన్లు, కాలువలు శుభ్రం చేయడం లేదని ఫిర్యాదులు అందగా మున్సిపల్ సిబ్బందిని వార్డులో రెండు రోజులు పూర్తి వార్డు అంతా డ్రైన్లు, కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రమాద కరంగా మారిన విద్యుత్ లైన్లు, విద్యుత్ లైన్లను తాకుతున్న చెట్లను తక్షణమే తొలగించాలన్నారు. ఆధార్ కార్డులో తప్పుల వల్ల ప్రభుత్వ పథకాలు అందని వారికి అక్కడిక్కడే పరిష్కారం చూపించారు.తాత్కలిక పరిష్కారం కాదు.. సమస్యల శాశ్విత పరిష్కారం దిశగా గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు.

వార్డ్ పర్యటనలో పలువురు టిడిపి నాయకులను వైసిపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జ్ గోల్డ్ కోటిరెడ్డి , సురేంద్ర , కురుగుంట్ల శివ శంకర్ రెడ్డి , వీరా రెడ్డి , వంకా శ్రీనివాస రెడ్డి , అట్లూరి శ్రీ కృష్ణ , బొబ్బిలి నాయుడు , కొత్తూరు గోపి , బత్తుల విష్ణు , అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సంపూర్ణ హక్కు పధకం అవిష్కరణ ఏర్పాట్లను పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా



తణుకు,ప్రజాపాలన ప్రతినిధి : తణుకులో డిసెంబర్ 21 మంగళవారం "జగనన్న సంపూర్ణ హక్కు పథకాన్ని" లాంఛనంగా ముఖ్యమంత్రి ప్రారంభించడానికి వస్తున్నందున ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షణ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.ఆదివారం స్థానిక శాసన సభ్యులు కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, తదితరులతో కలిసి ఏర్పాట్లు ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలోని ప్రతిష్టాత్మక మైన జగనన్న సంపూర్ణ హక్కు పథకం అవిష్కరణకి జిల్లా ప్రాతినిధ్యం వహిస్తున్న దృష్ట్యా అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు ను పర్యవేక్షణ చెయ్యడం జరిగిందన్నారు. డిసెంబర్ 21 వ తేదీ న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు అవ్వడంతో ఎక్కువ మంది ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపేందుకు వొచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆ సందర్భాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని రకాలుగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై స్థానిక శాసన సభ్యులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, ఇతర సమన్వయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్ ను ఏ ఎస్ ఎల్ లో భాగంగా క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. రూట్ మ్యాప్ లో ఏర్పాటు చేస్తున్న స్వాగత ద్వారాలు, హోర్డింగ్స్, బ్యానర్లు , స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అంశాలపై సూచనలు జారీ చేశామన్నారు. సీఎం పర్యటన కు సంబంధించి ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది , పోలీసు అధికారులతోమార్పు చేర్పులపై చర్చించామన్నారు. హెలిప్యాడ్, జిల్లా పరిషత్ స్కూల్ వద్ద వి ఐ పి లు, ప్రజా ప్రతినిధులచే స్వాగతం పలికే క్రమంలో ప్రోటోకాల్ మేరకు చర్యలు చేపడుతున్నా మన్నారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు రహదారి పొడవునా ప్రజలచే అభివాదం చెసే నిమిత్తం బారి కెట్లు ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రతిభంబించేలా ప్రదర్శన స్టాల్స్ , సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చెస్తున్నట్లు కార్తికేయ మిశ్రా తెలిపారు. గృహ రుణాలు పూర్తిగా చెల్లించిన లబ్దిదారులకి, ఓటీఎస్ లబ్దిదారులకి రిజిస్ట్రేషన్ పత్రాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకి అందచెయ్యనున్నట్లు పేర్కొన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర రూట్ మ్యాప్ ప్రకారం నడుచుకుంటూ ఏ ఎస్ ఎల్ బృందం సుమారు 90 నిమిషాలు పాటు పర్యటించారు.ఈ తనిఖీలో శాసన సభ్యులు కారుమూరి నాగేశ్వరరావు, ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, జేసి లు డా.బీఆర్ అంబేద్కర్, హిమాన్షు శుక్లా, సూరజ్ గానేరో, ఆర్డీవో ఎస్. మల్లిబాబు, డిఎస్పీ కొవ్వూరు బి. శ్రీనాథ్, పీడీ హౌసింగ్, పీడీ డిఆర్డీఏ, పీడీ ఐసీడీఎస్, ఎస్సి ఆర్ అండ్ బి, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ బైపాస్ దగ్గర రోడ్డుప్రమాదం




కృష్ణా: జిల్లాలోని నందిగామ బైపాస్ దగ్గర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పి బైకు పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. స్థానికులు సమాచారం మేరకు సంఘటనాస్థలాని పోలీసులు చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 20, డిసెంబరు 2021


## భారత్, రష్యా, చైనా కూటమి..?

భారత్ లో పర్యటించిన రష్యా అధినేత వ్లాదిమీర్ పుతిన్ .. ఇప్పుడు చైనాను మన దేశానికి దగ్గరచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలో భారత్–చైనా–రష్యా అధినేతలైన ప్రధాని మోడీ, జిని పింగ్, పుతిన్ మధ్య త్రైపాక్షిక భేటీ జరగబోతోందని రష్యా సంకేతాలు ఇచ్చింది. భారతదేశం, చైనా, రష్యా నాయకుల త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం సమీప భవిష్యత్తులో జరుగుతుందని మాస్కోలో అధ్యక్షుడు పుతిన్ ఉన్నత సలహాదారు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌పై మీడియాకు ఆయన వివరాలు వెల్లడించారు. ఇందులో అధ్యక్షుడు పుతిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్, ఇద్దరు నాయకులు భారతదేశంపై త్రైపాక్షిక చర్చలు జరగనున్నట్లు చెప్పారు. పుతిన్ డిసెంబరు 6న ఢిల్లీని సందర్శించారు, ఆ సమయంలో ఆయన ప్రధాని మోడీతో వన్ టూ వన్ భేటీ అయ్యారు. మాస్కోకు తిరిగి వచ్చిన తర్వాత ఆయన.. చైనా అధినేత జిన్ పింగ్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతేడాది కాలంగా వాస్తవాధీన రేఖ వెంబడి భారత్, చైనా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమావేశం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రాంతీయ, గ్లోబల్ 'హాట్‌స్పాట్‌లపై చర్చిస్తూ పుతిన్ పర్యటన సందర్భంగా చైనా అంశం చర్చకు వచ్చిందో లేదో భారతదేశం ఇంకా ధృవీకరించలేదు. వాస్తవాధీన రేఖ వద్ద ఉద్రిక్తతల నేపథ్యంలో నేతల స్థాయిలో ఇంకా సమావేశం జరగనప్పటికీ, త్రైపాక్షిక స్థాయిలో అధికారుల స్థాయి భేటీ మాత్రం జరిగింది. 2019లో జి20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా పుతిన్, మోదీ, జిన్ పింగ్ సమావేశమయ్యారు. ఇది గల్వాన్ ఘర్షణలకు ముందు జరిగింది. ఆ తర్వాత భారత్, చైనా ఘర్షణలు మరింత పెరిగాయి. ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన 21వ భారత రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం ఫలవంతం కావడం ఒక మంచి పరిణామం. చైనాతో, పాకిస్తాన్‌తో ముఖ్యంగా లడఖ్, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో చైనాతో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరిన పరిస్థితుల్లో చిరకాల మిత్రుడు రష్యా మనకు మరింత చేరువకావడం మన భద్రతకు, ప్రగతికి హామీ ఇస్తుంది. తన నుంచి భారీ ఎత్తున ఆయుధాలు కోనుగోలు చేస్తున్న నేపథ్యంలో రష్యా మనతో బంధాన్ని గట్టిపరచుకోడం పట్ల ఆసక్తి చూపడం సహజమే. కాని సోవియట్ల కాలంలో దానితో మన బంధానికి గల ఘనమైన చరిత్రను దృష్టిలో వుంచుకొని చూసినప్పుడు ఈ మైత్రి ఇలా వర్ధిల్లడం మన రెండు దేశాల శ్రేయస్సుకే కాకుండా ప్రపంచ శాంతికి కూడా దోహదపడుతుందని ఆశించవచ్చు. ఆంక్షల అస్త్రాన్ని మనపై ప్రయోగిస్తానంటూ అమెరికా అభ్యంతరం చెబుతున్నప్పటికీ దానిని ఖాతరు చేయకుండా రష్యా నుంచి ఎస్ 400 క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు మనం సిద్ధం కావడం ప్రధాని మోడీ ప్రభుత్వ ఆచరణాత్మక వైఖరిని ప్రతిబింబిస్తున్నది. పుతిన్ న్యూఢిల్లీ యాత్ర సందర్భంగా మొదటి సారిగా జరిగిన భారత, రష్యా రక్షణ, విదేశాంగ మంత్రుల సమావేశంలో ఎస్ 400ల విక్రయానికి మనం చొరవచూపడం పట్ల రష్యా విదేశాంగ మంత్రి సిర్గిలావ్రోవ్ హర్షం ప్రకటించారు. భూతలం నుంచి ఆకాశానికి ప్రయోగించే రష్యన్ ఎస్ 400 క్షిపణులు దారిలో వున్నాయని 10 రోజుల్లో ఇక్కడికి చేరుకుంటాయని తెలుస్తున్నది. వీటిని రష్యా నుంచి కొనుగోలు చేస్తే ఆంక్షలు విధిస్తామని అమెరికా హెచ్చరించి వున్నది. ఈ క్షిపణులు భారత వైమానిక దళం శక్తిని పెంచే 'బూస్టర్ డోస్'ల వంటివని భారత వైమానికదళ మాజీ చీఫ్ బిఎస్ ధనోవా గతంలో అభివర్ణించారు. ఫ్రాన్స్ నుంచి రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేస్తున్న భారత్ రష్యా నుంచి ఎస్ 400 క్షిపణులను సంపాదించుకోడాన్ని తప్పు పట్టవలసిందేముంది? అలాగే అమెరికా నుంచి 2020లో గరిష్ఠ స్థాయిలో ఆయుధాలు కొనుగోలు చేసిన దేశాల్లో ఇండియా అగ్ర భాగాన వుంది. దాని నుంచి మనం కొనుగోలు చేసిన ఆయుధాల విలువ 2019లో కేవలం 6.2 మిలియన్ల డాలర్లు కాగా అది 2020లో 3.4 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. సౌదీ అరేబియా, ఇరాక్, దక్షిణ కొరియా వంటి దేశాలు అమెరిక్ ఆయుధాల కొనుగోలును భారీగా తగ్గించి వేసిన సమయంలో ఆ లోటును పూరించడంలో ఇండియా, మొరాకో, పోలండ్ వంటి దేశాలు తోడ్పడ్డాయి. అందుచేత తనకు ప్రయోజనకరమనిపించినప్పుడు ఏ దేశం నుంచైనా రక్షణ, తదితర కొనుగోళు చేసే స్వాతంత్ర్యాన్ని భారత్ కాపాడుకోగలగడాన్ని మెచ్చుకోవాలి. అయితే ఇరుగుపొరుగులతో మెరుగైన సఖ్యతను సాధించుకోలేకపోడం వల్లనే సరిహద్దుల భద్రతపైనా, ఆయుధాల కొనుగోళ్ల పైనా మనం అమితంగా ఖర్చు పెట్టవలసి వస్తున్నది. ఇది దేశ ప్రజల ముందడుగును, దేశ ప్రగతిని హరించి వేస్తున్నది. 2020 వేసవి నాటి నుంచి మనతో గల సరిహద్దుల్లో చైనా సేనల మోహరింపును భారీ స్థాయిలో పెంచివేయడం వల్ల మనకు ఎదురవుతున్న సవాలును రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రష్యాతో మంత్రుల స్థాయి సమావేశంలో వివరంగా ప్రస్తావించినట్టు వార్తలు చెబుతున్నాయి. అందుచేత ప్రత్యక్ష యుద్ధాల్లో ఉపకరించే సాంకేతికతల కోసం రష్యాతో సన్నిహిత సహకారాన్ని భారత్ కోరుకుంటున్నట్టు ఆయన వెల్లడించినట్టు సమాచారం. రూ. 5000 కోట్ల విలువైన 6 లక్షల 10 వేల ఎకె 203 రైఫిళ్లను కూడా రష్యా నుంచి మనం కొంటున్నాము. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ వద్ద కోర్వాలో ఇండో రష్యన్ రైఫిల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో వీటిని తయారు చేయదలిచారు. దీనికి సంబంధించిన ఒప్పందం పైనా, పదేళ్ల సైనిక సాంకేతిక సహకార అంగీకారం మీద సంతకాలు జరిగాయి. ఉగ్రవాదులు లేని, టెర్రరిజానికి మద్దతు ఇవ్వని,స్త్రీల హక్కులను కాలరాయని దేశంగా అఫ్ఘానిస్తాన్ రూపొందాలనడంలో భారత్, రష్యాలు ఏకీభావాన్ని ప్రకటించాయి. అదే సమయంలో అమెరికాతో కలిసి దక్షిణ చైనా సముద్రంలో చైనా ప్రాబల్యాన్ని నిరోధించడానికి ఉద్దేశించిన ఇండో పసిఫిక్ ఒప్పందం లో భారత్ భాగస్వామ్యం కావడాన్ని, అలాగే చైనాకు వ్యతిరేకంగా ఆస్ట్రేలియాలో అణుజలాంతర్గాముల తయారీకి అమెరికా కుదుర్చుకున్న 'ఆకస్' విషయంలోనూ రష్యా అసంతృప్తి వెల్లడించినట్టు బోధపడుతున్నది. క్వాడ్‌లో భారత్ పాత్రను రష్యా హర్షించేలా చూడడానికి చర్చల్లో మన మంత్రులు విఫలయత్నం చేసినట్టు వార్తలు చెబుతున్నాయి. మన సరిహద్దుల్లో చైనా దురహంకార సైనిక విస్తరణ పట్ల మన ఆందోళనను రష్యా అర్థం చేసుకొని వుండవచ్చు.

# మోడీ, రాహుల్, హిందూత్వ



ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు వివిధ మతాలను వాడుకోవడానికి చేసిన ప్రయత్నం....బిజెపి, ఆర్.ఎస్.ఎస్ లు ఇంతగా విస్తరించడానికి ఒక ప్రధాన కారణమని మర్చిపోరాదు. కాశ్మీర్‌లో ప్రభుత్వ కూల్చివేతలు, పంజాబ్‌లో సిక్కు ఉగ్రవాదానికి, అసోంలో వేర్పాటు వాదానికి ప్రోత్సాహం, షాబానూ బిల్లు, వివాదాస్పద అయోధ్య మందిరం తాళాలు తీయడం...చెబుతూ పోతే ఈ జాబితాకు అంతే లేదు. స్వతహాగా హిందూత్వ చాందస పార్టీ అయిన బిజెపి కాంగ్రెస్ మార్కు అవకాశవాద వ్యూహాన్ని ఆయుధంగా మార్చుకుని అధికారంలో తిష్టవేసింది. సైద్ధాంతికంగా ఎప్పుడైనా బిజెపి మతతత్వానికి విరుగుడు, ప్రత్యామ్నాయం లౌకిక తత్వం మాత్రమే. 'బాహుబలి వన్'లో మహేంద్ర బాహుబలి తన తల్లి అభిషేకం కోసం నీళ్లు మోయడం చూడలేక శివలింగాన్ని తీసుకెళ్లి జలపాతం కింద పెట్టేస్తాడు. అలాగే కాశీ విశ్వనాథుడి చెంతకు గంగా నదిని తీసుకొస్తానని ప్రధాని నరేంద్ర (బాహుబలి) మోడీ ప్రకటించారు. ఇందుకోసం వారణాసిలో మహా విశాల విశ్వనాథ ప్రాంగణం (క్యారిడార్) తొలి దశను మొదలెట్టారు. దీనివల్ల దర్శనానికి వచ్చే భక్తులకు కూడా అనేక రెట్లు అదనంగా అవకాశం లభిస్తుంది. ఇప్పుడు 2700 చదరపు అడుగుల విస్తీర్ణం వున్న క్యారిడార్‌ను ఏకంగా 5 లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో గృహాలు, నిర్మాణాలు మాత్రమే గాక తరతరాలుగా హిందువుల విశ్వాసాలతో ముడిపడివున్న కొన్ని కట్టడాలు కూడా అదృశ్యం కానున్నాయి. దశాబ్దాల అనుబంధాలు గల అనేకమంది శోకతప్తులవుతున్నారు కూడా. అయినా అయోధ్యలో సువిశాల రామ మందిర నిర్మాణం కోసం చిన్న చిన్న రామాలయాలు కూడా నిర్మూలించి వాటి మహంతులపై దాడి చేసిన సంఘపరివార్‌కు ఇదో పెద్ద లెక్కలోది కాదు. 2019 ఎన్నికల ముందు అయోధ్య శంకుస్థాపన లోనే మోడీ యోగిలా దర్శనమిచ్చారు. మతం గురించి ప్రాచీన భారతీయ సంస్కృతి గురించి పొడవాటి ప్రవచనం చేశారు. కేదార్‌నాథ్ గుహలో తపో భంగిమలోనూ కనిపించారు. ఇప్పుడు ప్రాచీన భారతీయ క్షేత్రమైన కాశీలో గంగా జల కలశంతో అపరయోగి పుంగవుడై అగుపించారు. యు.పి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ స్వయంగా గోరఖ్‌పూర్ మఠం యోగి అయినా ఎన్నికలలో గెలవడానికి తన ఆకర్షణ కూడా ప్రధానంగా తోడు చేయాలని మోడీ భావిస్తున్నారు. వారం వారం పర్యటిస్తున్నారు. అందుకే ఆధునికత, వారసత్వం మేళవించి ముందుకు పోవాలని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఎందరో దాడి చేసినా కాశీ తన విశిష్టత నిలబెట్టుకున్నదంటూ ప్రతి ఔరంగజేబుకూ ఒక శివాజీ వుంటాడని ప్రకటించారు. వీటన్నిటిలో తొంగి చూసే మత రాజకీయాలను మళ్లీ వేరుగా చెప్పనవసరం లేదు.

**రాహుల్ నోట కొత్త మాట**

విశేషమేమంటే సరిగ్గా అదే రోజున రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చెల్లి ప్రియాంక వధేరాతో కలసి ఒక మత క్రతువులో పాల్గొన్నారు. మెడలో రుద్రాక్షమాలతో సహా సకల సంప్రదాయాలంకార భూషితుడైనాడు. తర్వాత తల్లి సోనియా గాంధీ కూడా పాల్గొన్న సభలో మాట్లాడుతూ హిందూత్వ వాదం, హిందూమతం వేర్వేరని చెప్పారు. రాహుల్‌గాంధీ గతంలోనూ ఆ మాట చెబుతున్నారు. ఈ దేశాన్ని హిందూత్వ వాదులు పాలిస్తున్నారనీ వాస్తవంలో హిందువులు పాలించాలని కొత్త సూత్రీకరణ చేశారు. హిందూమతం, హిందూత్వం ఒకటి కాదనేది వాస్తవమే గాని భిన్న మతాలతో కూడిన ఈ దేశాన్ని హిందువులు పాలించాలని ఆయన అనడం కాంగ్రెస్ వ్యూహంలో మార్పును సూచిస్తున్నదా? గతంలో సుతిమెత్తని హిందూత్వను అనుసరించే పార్టీగా పేరొందిన కాంగ్రెస్ ఇప్పుడు నేరుగా హిందూ మత రాజకీయాలు చేపట్టదలచిందా? ముస్లింలు లేదా మైనార్టీల పట్ల తను బుజ్జగింపు వైఖరి అనుసరిస్తాననే సంఘ పరివార్ దాడికి ఇది విరుగుడు వ్యూహంగా తలపోస్తున్నదా? అవన్నీ ఎలా వున్నా దేశాన్ని హిందువులు పాలించాలని చెప్పడం లౌకికతత్వంతో ఎలా పొసుగుతుంది? ఆ పార్టీ నాయకత్వంలోని యుపిఎ తరపునే పదేళ్లపాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా వున్నారే? ముస్లిం, సిక్కు నేతలు రాష్ట్రపతులైనారే? భారత రాజ్యాంగం వయోజన ఓటింగు హక్కు కల్పించేప్పుడు మతాన్ని పరిగణన లోకి తీసుకోలేదు. పోటీ చేసే హక్కు వున్న వారంతా పాలించే పదవులు అధిష్టించడానికీ అర్హత కలిగివుంటారు. ఆధునిక రాజ్యాంగం మాట అటుంచి ఈ దేశంలో మొదటి మహా సామ్రాట్ అశోకుడే బౌద్ధ మతావలంబన చేసి ఇతర దేశాలలోనూ వ్యాపింపచేశారే? హిందువులే పాలించాలని అనడం ఏమిటి? రాహుల్ తన వాదనను సమర్థించుకోవడం కోసం గాంధీజీ హిందువనీ, ఆయనను చంపిన గాడ్సే హిందూత్వవాది అని ఉదాహరణ ఇచ్చారు. గాడ్సేకూ గాంధీకి తేడా చెప్పడం బాగానే వుంది గాని గాంధీజీ నేను హిందువును, ముస్లిమును, క్రైస్తవుణ్ని, యూదుణ్ని అంటూ ప్రకటించుకోవడం మర్చిపోకూడదు. ఆయన ప్రార్థన లోనే ఈశ్వర్ అల్లా తేరే నామ్ అని పాడతారు. కనుక రాహుల్‌గాంధీ బిజెపి తప్పు ఆలోచనను సవరిస్తానంటూ తను మరొక వాదన తేవడం యాదృచ్ఛికమేనా? గతంలోనూ ఆయన గుజరాత్ ఎన్నికల సందర్భంలో వీధి మలుపు ఆలయంలో అర్చనలు చేయించడం, ఆ సమయంలో యజ్ఞోపవీత ధారిగా గోత్రనామాదులు చెప్పడం వంటిదేనా ఇది? మోడీ కాశీ కసరత్తు లాగే రాహుల్ హిందూ భాషణం కూడా యు.పి ఎన్నికల కోసం ఉద్దేశించారా? అక్కడ వారు చిన్న పాత్రధారులు కూడా కాదే!

**సావర్కార్ హిందూత్వ– బిజెపి రాజకీయత్వ !**

ఇప్పుడు మళ్లీ హిందూత్వ దగ్గరకు వస్తే హిందూమతం అదీ ఒకటి కాదు. మోడీ రెండు సార్లు విజయం సాధించేసరికి ఈ తేడా మరుగున పడిపోయి రెండూ ఒకటేనన్నట్టు మాట్లాడ్డం జరుగుతున్నది. ప్రాచీన హిందూ మత గ్రంథాల్లో గాని ఆధ్యాత్మిక చర్చల్లోగాని హిందూత్వ అనే మాటే లేదు. ఒక బ్రిటిష్ అధికారి మొదటిసారి వాడినా ఎవరూ పట్టించుకోలేదు. గాడ్సే గురువైన వినాయక దామోదర సావర్కార్ మొదటిసారి 1923లో 'హిందూత్వ: ఎవరు నిజమైన హిందువు?' అనే పుస్తకంలో దీన్ని వాడారు. అది కూడా తన జీవితం మలి దశలో మతతత్వం తలకెక్కించుకున్న తర్వాత. ఈ హిందూ హిందూత్వలను కలగాపులగం చేయరాదని ఆయనే హెచ్చరించారు. అంతకుముందు వివేకానందుడు, యోగి అరవిందుడు ఎవరూ ఆ పదాన్ని వాడలేదు. వైవిధ్యానికి భిన్న ఆచారాలకు నిలయం గనకే హిందూ విశ్వాసం ఇస్లాంను, క్రైస్తవాన్ని ఎదుర్కొలేకపోతున్నదని సావర్కార్ భావించారు, అందుకే హిందూత్వ అనే ఈ పదాన్ని ప్రవేశపెట్టారు. భిన్నత్వంలో ఏకత్వంగా పేరొందిన హిందూ మతాన్ని ఏకరూపిగా చూపడం, తీవ్ర తరహా ఇస్లాం లాగా మలచడం ఆయన ఉద్దేశం. 1909లో సావర్కార్ సిపాయిల పితూరి అన్న బ్రిటిష్ కథనానికి భిన్నంగా ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం చరిత్ర రాసినప్పుడు కూడా హిందూత్వ అనే పదం వాడలేదు. ఆలస్యంగానే దాన్ని వినియోగంలోకి తెచ్చారు. తన హిందూ విశ్వాసం సావర్కార్ వంటివారు చెప్పేది ఒకటి కాదని గాంధీజీ స్వయంగా ప్రకటించారు. జనసంఘం/బిజెపి కూడా చాలా కాలం పాటు హిందూత్వ భావనను తీసుకోలేదు. జనసంఘం కాలంతో పోలిస్తే బిజెపి ఆవిర్భావం భిన్నమైనదని చెప్పిన వాజ్‌పేయి అయిదేళ్లలోనే రెండూ ఒకటేనన్నారు. మరో అయిదేళ్లకు సోమనాథ్ దేవాలయం నుంచి రథయాత్ర ప్రారంభించిన అద్వానీ రామ మందిర సమస్య కన్నా ముఖ్యమైంది కుహనా లౌకిక వాదంపై హిందూత్వ పోరాటమన్నారు. అయినా సరే 1991 ఎన్నికల ప్రణాళికలో కూడా బిజెపి హిందూత్వ పదం వాడలేదు. 1996, 1998 ప్రణాళికల నాటికి ఆ మాట వచ్చి చేరింది. ఆఖరుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జె.ఎస్ వర్మ హిందూత్వ ఒక జీవన విధానమే గాని మతం కాదని సూత్రీకరించారు. మతాన్ని మించిన మతతత్వం అని మోడీ హయాంలో గుజరాత్ నిరూపించినా మీడియా దానికి ఆమోదయోగ్యత కల్పించింది. దాంతోపాటే సావర్కార్‌నూ పైకి తెచ్చారు. భగత్‌సింగ్ త్యాగం కన్నా సావర్కార్ తక్కువ కాదని వాజ్‌పేయి అన్నారు. 2002 మేలో గుజరాత్‌లో పోర్ట్ బ్లయిర్ రేవుకు సావర్కార్ పేరు పెట్టిన సమయంలో హోంమంత్రిగా వున్న అద్వానీ హిందూత్వ అన్నది చాలా దుష్ప్రచారానికి గురైందని వాక్రుచ్చారు. రాహుల్‌గాంధీ చెబుతున్న గాడ్సే సావర్కార్ శిష్యుడు గనక బిజెపి వాజ్‌పేయి హయాంలో గురువును పైకి తెచ్చి మోడీ కాలానికి గాడ్సేనే బాహాటంగా సమర్థిస్తున్నది. గాంధీ స్థానాన్ని ఈ గురుశిష్యులకు ఇచ్చాక హిందూత్వ పవిత్రపదమై పోయింది. హిందూ మతానికి బదులు ఆ మాటే వాడుక లోకి వచ్చేసింది. హిందూత్వ గురించి విమర్శనాత్మకంగా మాట్లాడితే దేశద్రోహమన్న స్థాయికి చేరాయి బొమ్మ బొరుసులా మతతత్వం, మార్కెట్ తత్వం జంట సవాళ్లుగా దాపురించాయి. కార్పొరేట్ అనుకూల విధానాలను అంతర్జాతీయంగా అమెరికా అనుకూలతకు కూడా బిజెపి పరాకాష్ట గనక ఆ శక్తుల ప్రోత్సాహం వారికి లభించింది.

**అవకాశవాదం హానికరం**

ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు వివిధ మతాలను వాడుకోవడానికి చేసిన ప్రయత్నం....బిజెపి, ఆర్.ఎస్.ఎస్ లు ఇంతగా విస్తరించడానికి ఒక ప్రధాన కారణమని మర్చిపోరాదు. కాశ్మీర్‌లో ప్రభుత్వ కూల్చివేతలు, పంజాబ్‌లో సిక్కు ఉగ్రవాదానికి, అసోంలో వేర్పాటు వాదానికి ప్రోత్సాహం, షాబానూ బిల్లు, వివాదాస్పద అయోధ్య మందిరం తాళాలు తీయడం... చెబుతూ పోతే ఈ జాబితాకు అంతే లేదు. స్వతహాగా హిందూత్వ చాందస పార్టీ అయిన బిజెపి కాంగ్రెస్ మార్కు అవకాశవాద వ్యూహాన్ని ఆయుధంగా మార్చుకుని అధికారంలో తిష్టవేసింది. సైద్ధాంతికంగా ఎప్పుడైనా బిజెపి మతతత్వానికి విరుగుడు, ప్రత్యామ్నాయం లౌకికతత్వం మాత్రమే. కాంగ్రెస్ ది అవకాశవాదం కాగా చాలా ప్రాంతీయ పార్టీలకు ఆ సమస్యే పట్టదు. లౌకిక పార్టీలైన టిడిపి, టిఆర్ఎస్, వైసీపీ వంటివి కూడా హిందూత్వ అనే పదాన్ని విచక్షణా రహితంగా ఉపయోగించడం మొదలెట్టాయి. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ యజ్ఞయాగాలు, యాదాద్రి నిర్మాణాలు చూస్తూనే వున్నాం. ఎ.పి ముఖ్యమంత్రి జగన్ కూడా తనపై పడిన క్రైస్తవ ముద్ర దృష్ట్యా మత విశ్వాసాలు మరింత బాహాటంగా ప్రదర్శించడానికి తాపత్రయపడుతున్నారు. ఇప్పుడు నివాసంలో గోరక్షణ శాల కూడా పెట్టుకున్నారట. ఈ నేపథ్యంలో వామపక్షాలు మాత్రమే సమగ్రమైన లౌకిక ప్రజాస్వామ్య సిద్ధాంతం అందిస్తాయి. అందుకే కమ్యూనిస్టులు తన సైద్ధాంతిక శత్రువులని బిజెపి నిరంతరం ప్రకటిస్తూనే వుంటుంది. కాంగ్రెస్ నుంచి అంత నిబద్ధత ఆశించలేము గాని మరీ హిందువులు రాజ్యమేలాలనే స్థాయికి రాహుల్‌గాంధీ చేరడం మాత్రం కొత్త పరిణామం. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కాంగ్రెస్ అవకాశవాదాన్ని ప్రత్యేకించి రాహుల్ తాజా అభిభాషణలను తీవ్రంగా విమర్శించారు. కేరళలో ఐయుఎంఎల్ మత రాజకీయాలనూ నిరసించారు. మజ్లిస్ నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ కూడా రాహుల్ మాటలను ఖండించినా వారి మత రాజకీయం తక్కువది కాదు. రాహుల్‌కు హిందూ మతం హిందూత్వ రెండూ తెలియవని బిజెపి అపహాస్యం చేసింది. ఆర్.ఎస్.ఎస్ అధినేత మోహన్ భగవత్ అంతకంతకూ హిందూత్వ భాషణం తీవ్రం చేస్తున్న సమయంలో గ్రాండ్ ఓల్డ్ పార్టీ (జిఓపి–అతి పురాతన పార్టీ) గా చెప్పబడే కాంగ్రెస్ నేత ఇలా మాట్లాడటం విపరీతం. ఈ తరహా అవకాశవాదాలు బిజెపికే పరోక్షంగా ఉపయోగపడతాయని పదే పదే రుజువైంది. త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు కూడా ఇదే ప్రశ్నను ఎదుర్కొనవలసి వుంటుంది. తమ పార్టీపై నాయకత్వం కోసం అసమ్మతిని ఎదుర్కొంటున్న రాహుల్ ఆ సవాలును ఎలా అధిగమించాలో ఇంకా తేల్చుకోలేదు గాని ఎన్నికల బలం పెంచుకోవడానికి ఈ తరహా రాజకీయ భాషణలు పనికి వస్తాయనుకుంటే పొరబాటే.

## బహుజనులం..

బహుజనులం మేం చైతన్యవంతులం
మూఢనమ్మకాలు మేంనమ్మనే నమ్మం
అంధ విశ్వాసాలను మేం ఆచరించం
విజ్ఞానశాస్త్ర ప్రగతిని మేం విశ్వసిస్తము
బూజుపట్టిన భావాలను మేం పాటించం
బూర్జువా సంస్కృతికి మేం వ్యతిరేకులం

బుద్ధ దేవుడు మెచ్చిన బుద్ధి జీవులం
మహాత్మ జ్యోతీ రావుఫూలే బంధువులం
వీరశివాజీ సాహుమహారాజ్ సైనికులం
బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధకులం

గనిలో వనిలోమిల్లుల్లో ఎక్కడనైనా మేం
సహస్ర వృత్తుల్లో మేం బహు సమర్థులం
భువిని దున్ని మేం బువ్వను పండిస్తం
దివిని భువికి దింపగల నేర్పరులం

పలుగు పార పగ్గం గునపం మగ్గం ముంత
నాగలి కొడవలి కొలిమి బండ బాడిసె
బాణం డాకలి గొడ్డలి కత్తెర గాలం రంపం రాట్నం
గొట్టం చక్రం బుట్ట కత్తి సుత్తి సారె సాన
సహస్ర వృత్తుల పరికరాలు పనిముట్లు

సర్వాయిపాపన్న, సర్దార్ గౌతులచ్చన్న
ప్రగడ కోటయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ
నారాయణగురు, సంత్ గాడ్గే బాబా
త్యాగరాయశెట్టి, పెరియార్, అన్నాదురై
సేవాలాల్, జాషువాల వారసులము!

–రాపోలు జగన్ 9494997608

## హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉండాలి: చందోలు ఎస్ఐ ఎం.శివయ్య



చందోలు(విట్టలవాని పాలెం)ప్రజాపాలన :హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉండి సోదరభావంతో మెలగాలని చందోలు ఎస్ఐ ఎం.శివయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చందోలులో ఐఆర్ఈఎస్ – ఇస్లామిక్ రీసెర్స్ %డ% ఎడ్యుకేషన్ సొసైటీ చందోలు వారి ఆధ్వర్యంలో ఇండియన్ బ్లూమ్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చందోలు ఎస్ఐ ఎం.శివయ్య ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐక్యత దినోత్సవం సందర్భంగా మహాగ్రంథ రచయిత సయ్యద్ నసిర్ అహమ్మద్ రచించిన పుస్తకాలు చాలా బాగున్నాయని, ఇలాంటి పుస్తకాలు రచించి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం సంస్థ అధ్యక్షులు జాబీర్ మహమ్మద్, ఉపాధ్యక్షులు అబ్దుల్ హసన్, సభ్యులు దావూద్, జైహిద్ మాసూం, ఇండియన్ బ్లూమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో క్రిస్మస్ స్టార్ ఏర్పాటు




పొన్నూరు డిసెంబర్19(ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా శనివారం రాత్రి పాత పొన్నూరు ఏ ఈ ఎల్ సి టౌన్ చర్చి కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన 34 అడుగుల భారీ క్రిస్మస్ స్టార్ ను ర్యాలీతో తీసుకువచ్చి పట్టణ అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరించారు. టౌన్ చర్చి పాస్టర్ కనపర్తి ఆశీర్వాదం ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ స్టార్ యొక్క ప్రాధాన్యత సందేశాన్ని ప్రజలకు బోధించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బాణాసంచా పెద్ద ఎత్తున కాల్చారు. పాస్టర్లు, సంఘస్తులు, మహిళలు, యూత్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## 33 వ వార్డులో జగనన్న స్వచ్ఛ సంకల్పం



కావలి డిశంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణములోని 33 వ వార్డులో జగనన్న స్వచ్ఛ సంకల్పం క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం డస్ట్ బిన్ను లను వార్డు ప్రజలకు వైసిపి నాయకులు అమర యాదగిరి సుబ్బరాయుడు గుప్తా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జ్ అమర యాదగిరి గుప్తా మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజలకు సేవలందించే శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో, మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సచివాలయ శానిటేషన్ సిబ్బంది ఏడుకొండలు, అడ్మిన్ మురళీ కృష్ణ , వాలంటరీలు.మున్సిపాలిటీ నిధులతో తడిచెత్త. పొడిచెత్త. ప్రమాదకరమైన చెత్త . మూడు రకాల సంబంధించి మూడురకాల డస్ట్ బిన్ల లను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆర్యవైశ్య డాక్టర్ మనోహర్ బాబు, వైసిపి నాయకులు.కందిశెట్టి రాఘవేంద్ర. చిల్లర నరసింహారావు. పెసల వెంకటేశ్వర్లు. కాసా విజయ్. ఓలేటి రాము. గోరంట్ల చెంగలరావు . దొంతంశెట్టి సుబ్రహ్మణ్యం.పట్నం శివ. అనాలా బ్రహ్మయ్య.వాలంటరీలు. దారా శ్రీకాంత్. బక్క రాహుల్ .మంద జగదీష్ .రెహమాన్ .కాసుల విజయ. యనమల చైతన్య.బండారు మల్లీశ్వరి .ఆనాల కవిత. పైడా కల్యాణి.పట్నం జయంతి. పల్నాటి శిరీష .రసపుత్ర మౌలిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని లబ్ధిదారులకు మూడు రకాల డస్ట్ బిన్ లను ఏవిధంగా ఉపయోగించాలో తెలియజేశారు .

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



పొన్నూరు డిసెంబర్19 (ప్రజా పాలన ప్రతినిధి) పొన్నూరు మండలం పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా భాగస్వామ్యంతో నిధులను వినియోగించి పరిష్కరించాలని సభ్యులను కోరారు. 14 ,15 ఫైనాన్స్ నిధులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసి గ్రామాల అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని అభివృద్ధి పనులు నెలకొన్న సమస్యలను సమావేశంలో వివరించారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ సమావేశానికి గైర్హాజరైన అధికారులకు మెమోలు పంపి కారణాలు తెలుసుకోవాలని ఎంపీడీవో దీప్తినీ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి 100 శాతం నిధులు ఇస్తుందని ప్రజా ప్రతినిధులు విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి భవనం పద్మ లీల అధ్యక్షత వహించారు. ఎంపీడీవో అత్తోట దీప్తి ,జడ్పిటిసి కర్లపూడి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బోనీ గల వేణు ప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి కి ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలందరినీ నడిరోడ్డున నిలబెట్టారు: తెలుగుదేశం పార్టీ నేతలు







చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)గౌరవ సభ ప్రజా సమస్యల చర్చా వేదిక నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాదెండ్ల మండల మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా , చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగనాదుల నాగేశ్వర రావు గారు ప్రసంగించడం జరిగింది. సత్యనారాయణ మాట్లాడుతూ , ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ, అధికారంలోకి వచ్చి ఉద్యోగస్తులను, రైతులను, యువతను అందర్నీ నడిరోడ్డున నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అని, మరొక ఛాన్స్ ఇస్తే కరోనాను మించిన మహాప్రళయం ఆంధ్రప్రదేశ్ కు పొంచి ఉంటుందని హితవు పలికారు. జరీనా సుల్తానా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు 1957 నుంచి 2019 దాకా 3.26 లక్షల కోట్లు అప్పు చేస్తే, జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఈ రెండున్నర సంవత్సరాల్లో 3.53 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని ఎద్దేవా చేశారు. అమరా రమాదేవి మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళల పై రోజు రోజుకి దాడులు పెరిగిపోతున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం. మహిళలకు అన్న, తమ్ముడు, మామయ్య అని చెప్పుకున్న ముఖ్యమంత్రి మహిళ భద్రత పట్ల తీసుకున్న చర్యలు శూన్యం. కూల్చివేత, అక్రమ కేసులు పై ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం పై లేకపోవడం దారుణం.

రంగనాదుల నాగేశ్వర రావు మాట్లాడుతూ బీసీ సంక్షేమం పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని అధికారపార్టీ దుర్వినియోగం చేసి ఆఖరికి గ్రామ పంచాయతీలలో ఉన్న నిధులను కూడా సర్పంచులకు ఏ విధంగా సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ ఖాతాలలో మరలించడం హేయమైన చర్య అని, నిత్యం అబద్ధాలు కుట్రలు, అక్రమ కేసులు మినహా ఒక్క రూపాయి అభివృద్ధి అయిన ఈ ప్రభుత్వంలో జరగలేదు. రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపూరి లక్ష్మి, గ్రామ మహిళలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సచివాలయాలు ప్రజల సేవలకు నిలయాలు



నరసాపురం, డిసెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :గ్రామ, వార్డు సచివాలాయాలు ప్రజలకు మంచి సేవలు అందించాలనీ ఎక్కడ పిర్యాదు వచ్చినా భాద్యత వహించాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆదివారం మొగల్తూరు మండలం రామన్నపాలెం పంచాయతీలోని పిప్పళ్ళవారితోటలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రూ. 41.91 లక్షల రూపాయలతో అభివృద్ధిచేసిన జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రారంభోత్సవం, రూ.36 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదులకు శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం 23.23 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం చేశారు.



మొగల్తూరు మండలం రామన్నపాలెం 2 గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొన్నారు. నూతన సచివాలయంలో గ్రామ అభివృద్ధిపై మండల స్థాయి అధికారులు, వాలంటీర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చిరకాలంగా పెండింగులో ఉన్న సమస్యలకు పరిష్కారందిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మండల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీఇచ్చారు. వైద్య ఖర్చులు వెయ్యి రూపాయలు దాటితే ఆబిల్లు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీకి అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం మరో పథకాన్ని అమలుచేస్తోందని. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి వ్యాధి తీవ్రతను బట్టి రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు పెన్షన్లు ఇస్తోందని లెప్రసీ, తలసేమియా వంటి వ్యాధిగ్రస్తులకు, పక్షవాతంతో మంచానికే పరిమితమైన వారికి, వీల్ ఛైర్లకు పరిమితమైన వారికి రూ.10 వేల వరకు ప్రభుత్వం పెన్షన్ చెల్లిస్తోందని శాసనసభ్యులు పేర్కొన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. ప్రజలకు, రైతులకు అందించే సేవల విషయంలో కాలయాపన, నిర్లక్ష్యం కూడదని ఎటువంటి పిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని శాసనసభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ సి ఆనంద్ కుమార్, తహసిల్దార్ షేక్ హుస్సేన్, వివిధశాఖల అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## యానాదుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



పొన్నూరు డిసెంబర్19 (ప్రజా పాలన ప్రతినిధి) :యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో మహా పాదయాత్ర నిర్వహించనున్నట్లు యానాది సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య అన్నారు. నెల్లూరు లోని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య భవన్ నందు యానాది సంఘాల ఐక్యవేదిక నెల్లూరు జిల్లా సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు మెలికా శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ కెసి పెంచలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుపాకుల హరిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాను ప్రతిపక్షనేతగా పాదయాత్ర సందర్భంగా 111 రోజున యానాదుల కు ప్రత్యేక కార్పొరేషన్, ఒక ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యానాదుల కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. జిల్లా నూతన కమిటీ జిల్లాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా చేవూరు సుబ్బారావు. జిల్లా చైర్మన్ బి ఎల్ శేఖర్ జిల్లా అధ్యక్షులు ఇండ్ల రవి ప్రధాన కార్యదర్శి రాపూరు మురళి కన్వీనర్ రాపూరు కృష్ణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఏకోల్లు సుధాకర్ కోశాధికారి మానికల మురళి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ కొల్లు వేణు యువజన విభాగం అధ్యక్షులు తిరువీధి సతీష్ చంద్ర మహిళా విభాగం అధ్యక్షులు తుపాకుల మునెమ్మ ను ఎన్నుకున్నారు.



## విజ్ఞాన్ భవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మానుగుంట, మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్ రావు


కావలి డిశంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధి :ప్రకాశం జిల్లా కందుకూరు లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహిధర్ రెడ్డి తో కలసి మాజీ శాసనసభ్యులు బీద మస్తాన్ రావు ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు ప్రకాశం జిల్లా 11 వ విద్యా – వైజ్ఞానిక మహాసభలను ప్రారంభించారు.

## మత సామరస్యానికి ప్రతీకలు అశ్ఫాఖుల్లా ఖాన్ రామ్ ప్రసాద్ బిస్మిల్



పొన్నూరు, డిసెంబర్19 (ప్రజా పాలన ప్రతినిధి) మాతృభూమి విముక్తి పోరాటంలో 1927 డిసెంబర్ 19 న ఆంగ్లేయులచే ఉరి తీయబడి అమరుడైన 27 ఏళ్ల విప్లకారుడు, యువకిశోరం అశ్ఫాఖుల్లా ఖాన్. సుదీర్ఘమైన న స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో ఎన్నో మజిలీలు. వాటిలో స్నేహం , స్నేహం విలువను తెలిపే అమూల్యమైన స్నేహం రామ్ ప్రసాద్ బిస్మిల్, అశ్ఫాఖుల్లా ఖాన్. ఉరికంబాన్ని సైతం ముద్దాడిన స్నేహం వారిది. అందుకే కే హిందూ ముస్లింల స్నేహానికి ఐక్యతకు చిహ్నం గా వారు అమరులైన టువంటి డిసెంబర్ 19న ఐక్యత దివస్ గా హిందూ ముస్లింల ఐక్యత దివస్ జరుపుకోవడం జరుగుతుంది .రాంప్రసాద్ బిస్మిల్ జోహార్ అశ్ఫాఖుల్లా ఖాన్. జోహార్లు ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, పొన్నూరు వారి ఆధ్వర్యంలో హిందూ ముస్లింల ఐక్యత పుస్తక ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో పొన్నూరు వైసిపి ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ ,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కా శ్రీనివాస్ , కాపు నాయకులు ఆకుల రామ్మోహన్ , తిరుమల శెట్టి ఉమాశంకర్, మిర్యాల చంద్రకాంత్, రజక సంఘం నాయకులు,శీను , ప్రజానాట్యమండలి అరేటే రామారావు, అమానుల్లా,మెమన్ భాష, మాము, జాఫర్ , కరీముల్లా పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు లయన్స్ క్లబ్ చేయూత




పొన్నూరు డిసెంబర్ 19(ప్రజా పాలన ప్రతినిధి) :బ్రాహ్మణ కోడూరు గ్రామంలో గుడిపూడి శ్రీహరి ఇల్లు అగ్నికి ఆహుతి అవటం వలన ఆస్ నష్టం జరిగింది. బాధితులకు లయన్స్ క్లబ్ పొన్నూరు నిడుబ్రోలు నెలకు సరిపడనిత్యావసర సరుకులు గుడ్డలు,వంటపాత్రల పాటు,5 వేల నగదు సహాయం చేసి వారిని ఓదార్చటం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయం: డా.రామనాధం

మధిర డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి మధిర పట్టణంలో స్థానిక ఆజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య గృహ సముదాయం నందు శనివారం రాత్రి నూతన యెరూషలేము ప్రార్ధన మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్ట్ మస్ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధి గా రాష్ట్ర టీడీపీ నాయకులు ప్రజవైద్యులు ఉత్తమ రాజకీయ వేత్త శ్రీ వాసిరెడ్డి రామనాదం మరియు విశిష్ట అతిధులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి శీలం విద్యాలత వెంకటరెడ్డి మరియు మధిర మండల ఎంపీపీ శ్రీమతి మొండెం లలిత వెంకయ్య హాజరు అయినారు. ఈ సందర్బంగా డాక్టర్ రామనాదం మాట్లాడుతూ మానవుడు హింసను విడనా డి శాంతి ప్రేమ దయ కరుణ కల్గి ఉండాలి అని, సర్వ మాన వాళికి యేసు క్రీస్తు బోధనలు అనుసరణియం అని ఆయన అన్నారు. అదేవిదంగా విద్య లత వెంకటరెడ్డి, ఎంపీపీ లలిత వెంకయ్య మాట్లాడుతూ ప్రతి మనిషి పాపాలకు దూరంగా ఉండాలి అని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి పనులు చేయడానికి కృషి చేయాలని



సూచించారు. అనంతరం పెద్దల చేతుల మీదుగా క్రిస్టమస్ కేకు కట్ చేశారు. మధిర మండల పాస్టర్ ఫెలో షిప్ మధిర మండల అధ్యక్షులు పాస్టర్ గొల్ల మంద ల దయాకర్ తెలంగాణ ట్రైబల్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ యన్ బాబురావు పాస్టర్ జీవరత్నం కేరళ బీలీవ ర్స్ చర్చ్ విభాగపు బిషప్ బ్రదర్ తాళ్ళూరి బాలరాజు పాల్గొని బైబిల్ లోని మానవీయ విలువలు పెంచి మంచి మార్గంలో నడిపించే బోధనలు భక్తులకు వివరించారు. వచ్చిన పెద్దలుకు మర్యద పూర్వక ముగా దుస్సాలువాతో పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు. హాజరైనా ప్రతి ఒక్కరికి ప్రేమ విందు ఏర్పాటు చేసినారు కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండీ వచ్చిన సేవకులు క్రిస్టియన్ విశ్వసులు నూతన యెరూసలేము ప్రార్ధన మినిస్ట్రీస్ వాలంటీర్ లు కిరణ్ వెంకీ శ్యామ్ అంజి గోపి సాయి కరుణ యెహాను తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను అందజేత:ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, డిసెంబర్, 19 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణానికి చెందిన నంబి పార్ధసారధి తండ్రి నరసింహ చారి కి సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 2 లక్షల విలువగల చెక్కును వేణుగోపాల స్వామి ఆలయ అవరణలో అందజేసి అనంతరం పట్టణ 45 వ వార్డు కు చెందిన శీలం సురేష్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 90 వేల రూపాయల విలువగల చెక్కును సురేష్ ఇంటి వద్ద ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొడ్ల జగదీష్,క్యాదాసు నవీన్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ టివి సూర్యం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఐకా ఫ్యాన్సీ బ్యాంగిల్స్ స్టోర్స్ ను ప్రారంభించిన కార్పొరేటర్ మహేశ్వరి కృపాసాగర్ ముదిరాజ్



వేడిపల్లి, డిసెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూర్య హిల్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకా ఫ్యాన్సీ మరియు బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపాసాగర్ ముదిరాజ్ పాల్గొని ఫ్యాన్సీ బ్యాంగిల్స్ స్టోర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపాసాగర్ ముదిరాజ్ మాట్లాడుతూ వివాహ శుభకార్యాలకు మహిళలకు కావాల్సిన ఫ్యాన్సీ వస్తువులు బ్యాంగిల్స్ మొదలైన అలంకార వస్తువుల స్టోర్స్ ను ఈ కాలనీలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.మహిళలకు, పిల్లలకు కావాల్సిన అధునాతనమైన డిజైన్లలో ఫ్యాన్సీ వస్తువులను తక్కువ ధరలో విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. ఐకా ఫ్యాన్సీ మరియు బ్యాంగిల్స్ స్టోర్ ను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు ఖుర్షీద్ గలీబాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి: డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బెల్లంపల్లి నియోజకవర్గం లో సోమవారం నాడు తలపెట్టిన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం, మరియు చావు డప్పు కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు.సోమవారం నాడు ఉదయం 10 గంటలకు యోజకవర్గంలో ని తాండూరు మండల కేంద్రంలో మరియు బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటలకు అలాగే కాశీ పేట మండల కేంద్రంలో ఒంటిగంటకు, కన్నెపల్లి మండల కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటలకు, నిరసన కార్యక్రమాలు జరుగుతాయని ఆయా మండలాల ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డ్ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లు డైరెక్టర్లు, మండల మరియు గ్రామ తెరాస పార్టీ నాయకులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, రైతులు, ప్రజలు, అందరూ సకాలంలో హాజరై ఈ కార్యక్రమాల్నీ విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే హాజరుకాలేని భీమిని, నెన్నెల, వేమనపల్లి, మండల కేంద్రాల్లో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు.

## కుందా కోటేశ్వరరావు కుటుంబ సభ్యులచే కుందా సావిత్రి సేవాసమితిలో చీరల పంపిణీ



మధిర డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మండలంలోఆత్కూర్ బైపాస్ రోడ్ లోని కుందా సావిత్రి సేవాసమితి హెూమియో హాస్పిటల్ నందు భవన నిర్మాణ దాత కుందా కోటేశ్వరరావు మనవడు వెంకటేష్ కు నూతనంగా వివాహం జరిగిన సందర్భంగా నూతన దంపతులైన వెంకటేష్ మరియు మేఘనల చేతుల మీదగా 50 మంది మహిళలకు చీరలు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కుందా కోటేశ్వరరావు, కుందా నాగభూషణం దంపతులు,కుందా వెంకటేష్ దంపతులతో పాటు హెూమియో నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు , బొగ్గవరపు హరీష్ కుటుంబరావు , చేదే శ్రీనివాస్, సతీష్ ,మేడేపల్లి శ్రీనివాస్, హరీష్,సుగ్గల రామకృష్ణ, చావా భాను, శివరామకృష్ణ, పల్లపోతుల గోపాలకృష్ణ, ఖాసిం, కత్తి ప్రభాకర్,చిన్నం రాజేశ్వరి,తాళ్లూరి రిషిత,చీళ్ళ త్రివేణి, మేడిశెట్టి నందిని, తోట త్రివేణి, కుంచం నాగ ఎల్లేశ్వరి, మహేశ్వరి, శీలం విష్ణు ప్రియ, చిలివేరు జయశ్రీ, ముదిగొండ తేజశ్రీ, కోలా జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు జరిగే ఇంటర్మీడియట్ విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి: ఎస్ ఎఫ్ ఐ బోనకల్ మండలం కార్యదర్శి వెంకటేశ్వరావు



బోనకల్, డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఫలితాలు విద్యార్థులందరినీ మనోవేదనకు గురిచేస్తూ విద్యార్థులందరినీ ఫెయిల్ చేయడాన్ని నిరసిస్తూ ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఫెయిల్ అయిన విద్యార్థుల అందరికీ ఉచితంగా రివల్యూషన్ సదుపాయాన్ని కల్పించాలని, విద్యార్థులు చనిపోతున్న పట్టించుకోని విద్యాశాఖ మంత్రి ని బోర్డు కార్యదర్శి బర్తరఫ్ చేయాలని,చనిపోయిన విద్యార్థులకు కుటుంబాలకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల కార్యదర్శి డిమాండ్ చేసారు.

## ఈనెల 20న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజాపాలన) : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఇంటర్ బోర్డ్ వైఖరిని నిరసిస్తూ ఈనెల 20న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి తెలిపారు. ఆదివారం పట్టణములోని ఎస్సీ హాస్టల్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో ఇంటర్ బోర్డు వ్యవహరించిన వైఖరి మూలంగా 8 మంది విద్యార్థులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని, 4 విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. 2 సంవత్సరాల కరోనా సమయంలో పాఠాలు బోధించే కుండా పరీక్షలు పెట్టిన ఇంటర్ బోర్డుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థుల ను ఉచిత రివల్యూషన్ నిర్వహించి మినిమం మార్కులతో పాస్ అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. మరణించిన నలుగురు విద్యార్థులకు 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించ్చి, ఒకరికి ఉద్యోగ ఇవ్వాలన్నారు. ఈ బందులో జిల్లాలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ, ప్రైవేట్, విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు ప్రదీప్, నాయకులు ప్రశాంత్, సాయి, సుధాకర్, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలి: బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు



ఎర్రుపాలెం డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని పింగళి శ్రీనివాసరావు ఇంటి వద్ద ఆదివారం (19 12 2021) నాడు ఎర్రుపాలెం మండల కమిటీ కార్యవర్గ సమావేశం ఎర్రుపాలెం మండల బిజెపి అధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ మండల కమిటీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు దిశానిర్దేశం చేయడం జరిగినది. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలని బూత్ స్థాయి కమిటీలు గురించి మాట్లాడడం జరిగింది. అదేవిదంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి పథకాల గురించి, తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలును గ్రామ స్థాయి నుండి ఎండగట్టాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టువంటి బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, మరియు ఖమ్మం జిల్లా దళిత మోర్చా అధికార ప్రతినిధి దేవరకొండ కోటేశ్వరరావు మరియు ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పుప్పాళ్ళ చంద్రమౌళి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మిర్యాల నాగేశ్వరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కావేటి ధనలక్ష్మి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాము గౌడ్, మోక్ష అధ్యక్షుడు కన్నా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పిట్టలగోపాల్, మండల ఉపాధ్యక్షుడు బొక్క రమేష్, ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ కార్యదర్శ ఇపనునూరి రామయ్య, ఇత్తడి కృష్ణ, ఇనగాలి గ్రామ అధ్యక్షుడు అచ్చేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పింగళి శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోటా రాంబాబు...



ఎర్రుపాలెం డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని భీమవరం గ్రామంలో వేల్పుల మోహనరావు గారి కుమార్తె సరోజిని, గోపి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఎంపీపీ అరిగెల మల్లికార్జున్




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ప్రజాపాలన: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు. ఆదివారం మండలంలోని యాపల పట్టి గ్రామంలో భీమయ్య దేవుని వార్షికోత్సవం సందర్భంగా నిర్వహన కమిటీ చేపట్టిన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడాకారులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి టోర్నమెంట్లు పని చేస్తాయని, టోర్నమెంట్ నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్, పూర్క శంకర్, సర్పంచ్ దినకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనే మానవగడకు సార్థకత

**ఎల్లకొండ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి**





వికారాబాద్ బ్యూరో 19 డిసెంబర్ ప్రజాపాలన : ఆధ్యాత్మిక చింతనే మానవగడకు సార్థకత చేకూరుతుందని శ్రీ సాయిబాబా దేవాలయ ట్రస్టు అధ్యక్షులు, నవాబ్ పేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, ఎల్లకొండ గ్రామ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నవాబ్ పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ సమీపంలో శ్రీ సాయిబాబా, దత్తాత్రేయ, గణపతి, నందీశ్వర, శిఖర, ప్రతిష్ఠాపన మహెూత్సవం 14 డిసెంబర్ 2021 మంగళవారం నుండి 18 డిసెంబర్ 2021 శనివారం వరకు అంగరంగ వైభవంగా వేదపండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. రోజువారీ పని వత్తిడి ఎంత ఉన్నా కనీసం ఒక గంటైనా ఏకాగ్రతతో తమ ఇష్ట దైవాన్ని పూజించాలని హితవు పలికారు. దైవ చింతనతో మనస్సుకు ప్రశాంతత చేకూరడమే కాకుండా దైవానుగ్రహంతో తాము అనుకున్న పనులు నెరవేర్చుటకు తోడ్పాటు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దైవ సంకల్పం తోడుంటే మానవ జీవితంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందుతాడని జోస్యం చెప్పారు. సాధించే పనుల పట్ల నిబద్ధత, చిత్తశుద్ధి, నిజాయితీ, సహనం ఉంటే తప్పక విజయం వరిస్తుందని ఆధ్యాత్మిక ధోరణిలో వివరించారు. దైవ సంకల్పం లేకపోతే ఏదీ సాధించలేమని హెచ్చరించారు. మహెూత్కృష్టమైన సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని దైవానుగ్రహంతో పూర్తి చేయగలగడం నా పూర్వ జన్మ సుకృతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు రావుగారి మాణిక్ రెడ్డి, ఎం.లక్ష్మీనారాయణ, కె.సుదర్శన్, సి.లక్ష్మారెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, పి.గోపాల్ రెడ్డి, జి.మాణిక్ రెడ్డి, బి.మహేందర్, ఎల్.దామోదర్ రెడ్డి, భక్తులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన నిరసన తెల్పాలి



వికారాబాద్ బ్యూరో 19 డిసెంబర్ ప్రజాపాలన : రాష్ట్ర రైతాంగ సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల్లో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలుపై కేంద్రం చేతులేత్తిసిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నాడు నిరసనలు చేపట్టాలని,కేంద్ర వైఖరిని నిలదీస్తూ,రైతులకు అండగా నిలబడాలని పార్టీ శ్రేణులకు మంత్రి కోరారు. కార్యక్రమాల్లో భాగంగా బీజేపీ, కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలన్నారు. యాసంగిలో పండే పంటను కొనమని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిన నేపథ్యంలో, టిఆర్ఎస్ రైతుల పక్షాన ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ లు,జడ్పీ చైర్మన్లు,డిసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు,ఎంపీపీ, జడ్పీటీసీ,సర్పంచ్, ఎంపీటీసీలు ,మునిసిపల్ మేయర్లు,కార్పొరేటర్లు, మునిసిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గాలు,రైతు బంధు సమితీలు,సొసైటీ పాలక వర్గాలు,గ్రామ స్థాయి నుండి పార్టీ అధ్యక్షులు, కార్యవర్గాలు,అనుబంధ కమిటీల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

## సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును అందచేసిన ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్



జగిత్యాల, డిసెంబర్,19 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణం 27వ వార్డ్ ఇస్లాంపురా కి చెందిన మహమ్మద్ షాకీర్ హుస్సేన్ కి ఇటీవల శస్త్ర చికిత్స జరగగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన (రూ. 1,00,000/-) లక్ష రూపాయల విలువగల చెక్కును ఆదివారం వారి స్వగృహం నందు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ అందచేసినారు. సహాయం కోసం కృషి చేసినందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మొహమ్మద్ రజీవుద్దీన్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు హాబీబ్ జిలాని, మహమ్మద్ షకీల్, బోగ ప్రవీణ్ , సమిండ్ల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి విజయ్, అల్లె సాగర్, మహమ్మద్ గౌస్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## భార్య, భర్తలకు ఒకే చోట పోస్టింగ్ ఇవ్వాలి. ఎస్. టి.యు



జగిత్యాల, డిసెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): ఉపాధ్యాయులకు జిల్లాల కేటాయింపు ప్రక్రియలో సీనియర్లతో పాటు, జూనియర్ల స్థానికతకు భంగం కలగకుండా చూడాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్. టి .యు .టిఎస్. ప్రథమ కార్యవర్గ సమావేశం తీర్మానించింది. ఆదివారం ఎస్టియు భవన్ లో జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భైరం హరికిరణ్, మచ్చ శంకర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 317 ప్రకారం కేవలం సీనియారిటీ పరిగణలోకి తీసుకోవడం వల్ల జిల్లా కేటాయింపుల్లో జూనియర్ ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయి శాశ్వతంగా వేరే జిల్లాలకు కేటాయించడం అన్యాయం అని అన్నారు. స్థానికతకు ప్రాధాన్యం ఇచ్చి ఆర్టికల్ 371 డి ప్రకారం ఉపాధ్యాయ హక్కులను కాపాడాలన్నారు. శాశ్వత కేటాయింపుల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాలను పాటిస్తూ స్పోస్ కేటగిరి ద్వారా భార్యాభర్తలకు ఒకే చోట పోస్టంగ్ ఇవ్వాలని, ఉపాధ్యాయుల జిల్లాల ఆప్షన్ ప్రాధాన్యతా క్రమాన్ని బహిర్గతం చేయాలనీ, సవరణకు సైతం అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ జాబితాలో తప్పులను సవరించి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిబంధనలకు లోబడి కేటాయింపులు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా, వివిధ మండల బాధ్యులు పాల్గొన్నారు.

## సాధన పౌండేషన్ మండల సూపర్వైజర్గా బెజ్జారపు పూజ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్18( ప్రజా పాలన ప్రతినిధి ): సాధన ఫౌండేషన్ సంస్థ మండల సూపర్వైజర్ గా వర్ష కొండ గ్రామానికి చెందిన బెజ్జారపుపూజ నియమించినట్లు సంస్థ రాష్ట్ర సమన్వయకర్త నవ కాంత్ ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా మెషిన్ చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఒక విద్యావాలంటీర్లు నియమించి బడి మానేసిన వెనుకబడిన బడి ఈడు పిల్లలు అందరికీ ఉచిత విద్య అందించినట్లు సంస్థ చైర్మన్ చెన్నూరి దయాకర్ తెలిపారు.

## జి హెచ్ ఎస్ పాఠశాలలో 1984 85 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వైరా : మున్సిపాలిటీ పరిధిలో గల ఉన్న జి హెచ్ ఎస్ పాఠశాలలో 1984 85 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమంలో ని ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు సూరి గారు పుల్లారావు సత్యనారాయణ గారు ఘనంగా సన్మానం చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆనాటి ఇ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా ఉల్లాసంగా గడిపారు కేకు కట్ చేసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బుర్ర రాజశేఖర్ శ్రీధర్ ప్రకృతి ప్రేమికుడు . రాజశేఖర్ .సరూప రాణి కావేరి నూకల వాసు వాసిరెడ్డి రామ్మోహన్ దుర్గా రామారావు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అమీర్ పేట్ డివిజన్ లో క్రిస్టమస్ కానుకలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :కులాలకు,మతాలకు అతీతంగా అన్ని పండుగలు ఘనంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వానికి ఆనవాయితీ అని అన్నారు అమీర్ పేట్ మాజీ కార్పొరేటర్ శేషుకుమారి.తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్ పేట్ డివిజన్ చర్చిలకు దాదాపు 500 క్రిస్టమస్ కానుకలు స్థానిక మాజీ కార్పొరేటర్ శేషు కుమారి గారు మరియు డివిజన్ అధ్యక్షుడు, స్థానిక తెరాస నేతల ద్వారా అందించారు.ప్రభుత్వం తరుపున ఈ నెల 23న వివేకానంద కమ్యూనిటీ హాల్ లో క్రిస్టమస్ విందు ఏర్పాటు చేయనున్నట్లు కావున పెద్ద ఎత్తున మైనారిటీ సోదర సోదరీమణులు పాల్గొనాలని శేషు కుమారి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే సీ ఆర్ ప్రతి ఒక్క మతాన్ని ఒకేలా చూస్తారని తెలంగాణ ప్రతి పండుగను ఘనంగా జరుపుకోవాలని దసరా,రంజాన్,క్రిస్టమస్ కు ప్రభుత్వం తరుపున గిఫ్ట్ ఇస్తున్నారని ,ముఖ్య మంత్రి ఎప్పుడు ప్రజా పక్షం,ప్రజల మనిషి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు,మాజీ కార్పొరేటర్ శేషు కుమారి గారు,సీనియర్ నాయకుడు అశోక్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు,ప్రధాన కార్యదర్శి సంతోష్,నేతలు నరసింహ,జితేందర్,వివేక్ నాథ్,రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను అయోమయానికి గురి చేస్తున్న కేసీఆర్: బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లే గంగా రెడ్డి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్19, ప్రజాపాలన :యసంగి పంటల విషయం లో రైతులను ముఖ్యమంత్రి కేసిఆర్ అయోమయానికి గురిచేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లే గంగా రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చేతగాని తనం వలన రైతులు ఏ పంట పండించాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ఇప్పుడు ఆ నెపాన్ని కేంద్ర ప్రభుత్వం పై నెడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో రైతు రుణ మాఫీ చేస్తానని చెప్పి మూడేళ్ళైనా అమలు చేయలేదని అన్నారు. అదే విధంగా పంట నష్టం జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం అందించే ఫసల్ భీమా యోజన అమలు చేయకపోవడం తో రాష్ట్ర రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు జిల్లా అభివద్ధి పై దృష్టి పెట్టకుండా భూ కబ్జాలు, అవీతిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ వైఫల్యాలను రైతులు గమనిస్తున్నారని , రాబోయే ఎన్నికల్లో రైతులు టిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రజినిష్ జైన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పెద్దపల్లి పురుషోత్తం అరుముల్ల పోషం, వెరబెల్లి రవీందర్ రావు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, రేకమందర్ వాణి, జోగుల శ్రీదేవి, మధవరపు రమణ రావు, బొద్దున మల్లేష్, తుల మధుసూధన్ రావు, బోయిని హరి కృష్ణ, గాజుల ప్రభాకర్, సోమ ప్రదీప్ చంద్ర, బల్ల రమేష్, మిట్టపల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన మల్టీపర్పస్ వర్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: సిఐటియు మండల అధ్యక్షులు మరిదుపుల్లయ్య



బోనకల్, డిసెంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలం గార్లపాడు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్నటువంటి కనక పూడి వెంకటి పంచాయతీ పనులు విధులను నిర్వహించి ఇంటికి వెళ్తున్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కిందపడిపోయి చనిపోయినాడు. వెంకటి మృతదేహానికి మండల పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరికుటుంబము చాలా నిరుపేద కుటుంబం అంత్యక్రియలు జరుపుకొనుటకు కూడా స్తోమత లేని కుటుంబం గ్రామ పంచాయతీలో ఇచ్చేటువంటి 8500 రూపాయలను కుటుంబ పోషణకు గడవడమే అతి కష్టం మీద ఉన్నది .పంచాయతీ లో పని చేసినటువంటి వారి జీవితం కూడా చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నారు. బాగా ఉన్న కుటుంబంలో ఒక కుక్కను పెంచుకొని ఎలా చూసుకుంటారో అలాంటి జీవితం కూడా లేనటువంటి దుర్భర పరిస్థితిలో జీవనం గడుపుతున్నారు. ఉదయం లేచిన నుండి మురికి కాలువలు, చెత్తాచెదారం తొలగించి గ్రామాలలో పట్టణాలలో మా ప్రాణాలను అడ్డు పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నామని , అటువంటి వారికి ఇటువంటి దీనస్థితి రావటం చాలా బాధాకరంగా ఉన్నదనీ , కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కానీ, చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్గ్రేషియా గాని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్, సిఐటియు మండల అధ్యక్షులు మరీదు పుల్లయ్య, మండల ఉపాధ్యక్షులు అంతోటి రమేష్, నాగరాజు ,సురేష్ ,రామయ్య ,కాసిం ,రాము గోపాలన్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కాయంజల్ జరిగే జనవరి 22.25సీపీఎం పార్టీ రాష్ట్ర3వ మహాసభ జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో పోల్కంపల్లి గ్రామం లో ఆదివారం రోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఫండ్ కాంపెయిన్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజాసంఘాల నాయకులు ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న దని సిపిఎం పార్టీ ప్రజలకు తెలుపుతూ ఫండ్ క్యాంప్ యన్ నిర్వహించారు వారికి తోచిన సహాయం అందించాలని సిపిఎం పార్టీ కన్వీనర్ చెరుకూరి నరసింహ తెలిపారు. ఈకార్యక్రమంలో తూర్పు విభాగం ఇన్చార్జి పంది జగన్, పార్టీ శాఖ కార్యదర్శులు గూడం అశోక్, పంది ధనేశ్వర్, ఆమన్ గంటి నరసింహ, గూడెం నరసింహ, కంబాలపల్లి వెంకటేష్, ఏదుల పాండు, కంబాల పెల్లి ధనంజి, గూడెం దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు డిసెంబర్ 19(ప్రజా పాలన ప్రతినిధి) : మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో శనివారం అర్ధరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిపూడి మరియదాసుకు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆదివారం గ్రామానికి చేరుకుని అగ్నికి ఆహుతైన గృహాన్ని పరిశీలించారు. వారికి నగదు సహాయాన్ని ప్రకటించారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి నూతన గృహం నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. యాభై కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అగ్నిప్రమాద బాధితులకు అందించారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారులు, వైస్సార్సీపీ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నేడే టీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొనుగోళ్లపై కేంద్రం వైఖరి నిరసిస్తూ ధర్నా



మధిర డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి :మధిర నియోజకవర్గంలో ఈ నెల 20 న గ్రామగ్రామాన నిరసనలుజిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గం ధాన్యం కొనుగోలుపై చేతులేత్తిసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ నిరసనలు చేపట్టాలని లిసీఎం, టీఆరెస్ పార్టీ అధినేత కేసీఆర్లి నిర్ణయించిన నేపథ్యంలో టీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20న సోమవారం రోజు మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గ్రామగ్రామాన నిరసనలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కేంద్రం చేతులెత్తేసిన విషయాన్ని రైతులకు స్పష్టంగా వివరించాలని చెప్పారు. వరికి బదులుగా ఇతర పంటలు వేయాలని అయన రైతాంగాన్ని కోరారు. యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే పరిస్థితి లేదని, దీనికి కేంద్ర ప్రభుత్వ వైఖరే కారణమన్న విషయాన్ని రైతులు గమనించగలరు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి: డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం గురిజాల గ్రామ నీకి చెందిన నాయిని శ్రీనివాస్ కు ఒక లక్ష రూపాయలు ,సింగం తార కు అరవై వేలు, పడాల హరీష్ కు. ఇరవై వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం నాడు క్యాంపు కార్యాలయంలో అందచేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులు అత్యవసరంగా, అనారోగ్య పరిస్థితుల్లో హాస్పిటల్ల ల్లో చికిత్స పొందుతున్న వారికి అందించేందుకు ఏర్పాటు చేసిన పథకమని ఇది బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ నిధులను లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో , గురిజాల సర్పంచ్ గాజుల రజిత వెంకటేష్ గౌడ్, బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్,భీమాగౌడ్, శుభాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### సాధన పౌండేషన్ మండల సూపర్వైజర్ గా బెజ్జారపు పూజ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్19( ప్రజాపాలన ప్రతినిధి): సాధన ఫౌండేషన్ సంస్థ మండల సూపర్వైజర్ గా వర్ష కొండ గ్రామానికి చెందిన బెజ్జారపుపూజ నియమించినట్లు సంస్థ రాష్ట్ర సమన్వయకర్త నవ కాంత్ ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా మెషిన్ చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఒక విద్యావాలంటీర్లు నియమించి బడి మానేసిన వెనుకబడిన బడి ఈడు పిల్లలు అందరికీ ఉచిత విద్య అందించినట్లు సంస్థ చైర్మన్ చెన్నూరి దయాకర్ తెలిపారు.

## ఐదు కిలోమీటర్ల పరుగు పందాన్ని ప్రారంభించి పాల్గొన్న ఎమ్మెల్యే



బెల్లంపల్లి: డిసెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి స్పోర్ట్స్ క్లబ్ మరియు ఎయిర్టెల్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నెంబర్ టూ గ్రౌండ్లో సంయుక్తంగా నిర్వహించిన ఐదు కిలోమీటర్ల పరుగు పందాన్ని ప్రారంభించారు. 5కె రన్ లో పాల్గొన్న అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిగెత్తి వారిలో హుషారు నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకైన పాత్ర పోషించాలని బెల్లంపల్లి నియోజకవర్గం నుండి క్రీడాకారులు రాష్ట్ర వ్యాప్తంగా తమ సత్తాను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, భీమా గౌడ్, సిద్దంశెట్టి సాజన్, రెవెల్లి విజయ్, పుల్లూరి మోహన్, అరెపల్లి వంశీ, ఈటె రాకేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకును సాధించిన రౌతు శ్రీయను అభినందించిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, డిసెంబర్19 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల అర్బన్ మండలం గోపాల్ రావు పేట్ గ్రామం, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ చెందిన విద్యార్థిని రౌతు శ్రీయ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 467/470 మార్కులతో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థిని రౌతు శ్రీయ ను జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ అభినందించినారు.




## అవమానాల చిట్టా విప్పిన బాలీవుడ్ హీరో



బాలీవుడ్ లో అతనితో సూపర్ స్టార్ ఫ్యామిలీ... అయినా సరే అతనికి అవమానాలు తప్పలేదు. తండ్రి జగమెరిగిన సూపర్ స్టార్.. కానీ ఆ స్టార్డమ్.. అతన్ని అవమానాల నుంచి కాపాడలేకపోయింది. ఇండస్ట్రీ వర్గాల నిరాదరణ నుంచి బయటపడేయలేకపోయింది. దారుణమైన అవమానాలని ఎదుర్కొనేలా చేసింది. ఆ బాలీవుడ్ హీరో మరెవరో కాదు సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ ముద్దుల తనయుడు అభిషేక్ బచ్చన్. గత కొంత కాలంగా తను ఇండస్ట్రీలో దారుణమైన అవమానాలు ఎదుర్కొన్నానని తాజాగా తనకు జరిగిన అవమానాల చిట్టా విప్పడం పలువురిని ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.తనకు జరిగిన అవమానాలన్నీ వృత్తిలో భాగమని సరిపెట్టుకున్నానని రాను రాను పరిస్థితుల్ని అర్థం చేసుకుని అందుకు తగ్గట్టుగా నడుచుకోవడం మొదలుపెట్టానని ఈ సందర్భంగా అభిషేక్ బచ్చన్ వెల్లడించాడు. చాలా సందర్భాల్లో సినిమాల్లో నుంచి తొలగించి నా స్థానంలో మరొకరిని తీసుకున్నారని ఇలా ఎందుకు జరిగిందో తెలుసుకోవాలని ప్రయత్నిస్తే మేకర్స్ నుంచి సమాధానం లభించలేదని తనతో మాట్లాడటానికి కూడా ఎవరూ ఇష్టపడలేదని వాపోయాడు అభిషేక్. ఈ సందర్భంగా తన కెరీర్లో జరిగిన అవమానకర సందర్భాలని చెప్పుకొచ్చాడు.చాలా సినిమాల్లో తనని సంప్రదించకుండానే మార్చేశారని చెప్పిన టైమ్ కి షూటింగ్ కి వెళ్లినా అక్కడ నా స్థానంలో మరొకరు కనిపించేవారని దాంతో చేసేది లేక నిశ్శబ్దంగా అక్కడి నుంచి తిరిగి వెళ్లానని ఇలాంటి సందర్భాలు చాలా ఎదురయ్యాయని వివరించాడు. అంతే కాకుండా నా లాంటి పరిస్థితులు ఇండస్ట్రీలో వున్న చాలా మంది హీరోలకు ఎదురవుతుంటాయని మా నాన్ని కూడా ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చాడు. బిజినెస్ కి సంబంధించిన అంశాలని దృష్టిలో పెట్టుకుని మేకర్స్ తనని తప్పించారని అర్థమైంది. అలా చేసే హక్కు వారికి వుంది అని గ్రహించాను అని తెలిపారు. ఓ పబ్లిక్ ఫంక్షన్ కి వెళితే అక్కడ తన పరిస్థితి ఎలా వుండేదో ఈ సందర్భంగా వెల్లడించాడు అభిషేక్. ఓ పబ్లిక్ ఫంక్షన్ కి వెళితే అక్కడి వారు నన్ను ముందు వరుసలో కూర్చోబెట్టారనుకొండి అది చూసి నేను వావ్ అని ఫీలయ్యేవాడిని కానీ ఆ వెంటనే ఆ ఫంక్షన్ కి ఎవరైనా బిగ్ స్టార్ వస్తే సర్ మీరు లేచి వెనకాల కూర్చోండి అన్నంత పని చేసేవారు ఇవన్నీ చూసి చాలా బాధగా వుండేది. ఇలాంటి అవమానకర పరిస్థితుల్ని ఎదుర్కొన్న ఏ వ్యక్తికైనా నటుడికైనా దాన్ని అధిగమించే స్థాయిలో వుండాలని.. నటుడిగా మరింత ఎత్తుకు ఎదిగి ఇలాంటి అవమానాలు జరక్కుండా చూసుకోవాలని ప్రతిష్ట చేయడం తప్ప ఇంకేముంటుంది అని తన బాధని వెల్లగక్కాడు అభిషేక్. అభిషేక్ నటించిన తాజా చిత్రం బాబ్ బిస్వాస్. ఈ మూవీ ఇటీవలే జీ5లో స్ట్రీమింగ్ అయింది.

## సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న "శ్యామ్ సింగరాయ్"




న్యాచురల్ స్టార్ నాని హీరోగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం లో తెరకెక్కిన తాజా చిత్రం శ్యామ్ సింగరాయ్. డిసెంబర్ 24 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ను చిత్ర యూనిట్ ఒక పోస్టర్ ద్వారా వెల్లడించడం జరిగింది.కృతి శెట్టి, సాయి పల్లవి, మడోన్నా సెబాస్టియన్ లు హీరోయిన్స్ గా ఈ చిత్రం లో నటిస్తుండగా, మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. భారీ బడ్జెట్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం లో నాని రెండు గెటప్స్ లో కనిపిస్తుండటంతో సినిమా పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రేక్షకులు, అభిమానులు ఈ చిత్రం కోసం ఎదురు చూస్తున్నారు.

## బన్నీని పది మెట్లు పైకెక్కించిన సుక్కూ!





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - సుకుమార్ కాంబినేషన్ లో రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం పుష్ప- ది రైజ్ పై నెగెటివిటీని పక్కనబెట్టి చూస్తే.. నటన పరంగా బన్నీ మరో పది మెట్లు ఎక్కాడన్న టాక్ వినిపించింది. పుష్ప రాజ్ గా ఐకాన్ స్టార్ ఏ స్థాయి పెర్ఫార్మెన్స్ ఇచ్చాడన్నది చెప్పాల్సిన పనిలేదు. సరిగ్గా సినిమా రిలీజ్ కి ముందు బన్నీ ఓ మాట అన్నారు. నాకు తగ్గ పాత్ర దొరికితే ఆ పాత్రలోకి ముందుగా పరకాయ ప్రవేశం చేసేయడమే తెలిసిందల్లా. దర్శకుల విజన్ కి తగ్గట్టు నన్ను నేను మార్చుకుంటూ షైన్ అవుతుంటా. ఇది నా కృషి కాదు. దర్శకులు నాకు కల్పించిన అవకాశం..క్రియేటివిటీ మాత్రమే. ఎలాంటి పాత్రలోనైనా దర్శకుల్ని మెప్పించాలి. పుష్ప సినిమా కోసం చాలా ఎఫర్ట్ పెట్టి పనిచేసాను. ది బెస్ట్ ఇచ్చానని నమ్ముతున్నా అని అన్నాడు.ఇప్పుడు పుష్ప సినిమా చూసొచ్చిన తర్వాత ఓ సెక్షన్ ఆడియన్స్ ఆ మాటలు డాబు కోసం అనలేదని అర్థమవుతోందని కితాబిస్తున్నారు. బన్నీ దర్శకుల హీరో అని మరోసారి నిరూపించాడు. సినిమా హిట్..ఫ్లాప్ అన్న సంగతిని పక్కనబెడితే సుకుమార్ తనకు అప్పగించిన బాధ్యతని మాత్రం నూటికి నూరుశాతం నెరవేర్చారని పొగిడేస్తున్నారు. కొన్ని పాత్రలు వెండి తెరపై కొందరు మాత్రమే పోషించగలరు. అలాంటి పాత్రల్లో పుష్పరాజ్ పాత్ర ఒకటి. పాత్రకి ప్రాణ ప్రతిష్ట చేసాడు బన్నీ. పుష్పలో బన్నీ రివర్టింగ్ పెర్మార్మెన్స్ తో పాత్రకి ఓ హుందా తనాన్ని తీసుకొచ్చాడు అన్న ఫీడ్ బ్యాక్ వస్తోంది.చిత్తూరు మాండలికం నుంచి రోజువారీ కూలీ పాత్ర వరకూ సునాయాసంగా పోషించగలిగాడు. యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సన్నివేశాల్లో సైతం తగ్గేదేలా అని నిరూపించాడు. సినిమాకి నెగిటివ్ రివ్యూలు వచ్చినా బన్నీ బ్రాండ్ ఇమేజ్.. సినిమాలో తన నటనే ప్రేక్షకుల్ని థియేటర్ వైపు పరుగులు పెట్టిస్తోందని అంటున్నారు. నటుడిగా బన్నీని -సుకుమార్ ఓ పది మెట్లు పైకి ఎక్కించాడని ప్రశంసలు దక్కుతున్నాయి. రంగస్థలంలో చిట్టిబాబులా..బన్నీ పుష్పరాజ్ పాత్ర ఎప్పటికీ గుర్తిండిపోతుందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఆర్య - ఆర్య 2లో బన్నీని ఎంతో వైవిధ్యంగా చూపించిన సుకుమార్ ఈసారి కూడా ఫెయిల్ కాలేదన్న ప్రశంస దక్కుతోంది.

## మోక్షజ్ఞ ఎంట్రీకి డైరెక్టర్ ఫైనల్?



మోక్షజ్ఞ. నందమూరి నటసింహం బాలకృష్ణ ముద్దుల వారసుడు. మోక్షజ్ఞని హీరోగా పరిచయం చేయాలని గత కొన్నేళ్లుగా బాలయ్య ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ అంశం ఇండస్ట్రీలో ప్రతీ ఏడాది హాట్ టాపిక్ అవుతూనే వుంది. గౌతమీ పుత్ర శాతకర్ణి సినిమా సమయంలో సింగీతం శ్రీనివాస రావు ఆదిత్య 369కిసీక్వెల్ ని చేయాలని ఓ కథని వినిపించారు. దానికి ఆదిత్య 999 అనే టైటిల్ ని కూడా అనుకున్నారు. ఇదే సినిమా ద్వారా మోక్షజ్ఞ హీరోగా పరిచయం అవుతుతారని బాలయ్య ఇందులో ప్రధాన హీరోగా నటిస్తారని ప్రచారం జరిగింది.ఇదే విషయాన్ని బాలకృష్ణ కూడా వెల్లడించారు కాడా. కానీ ఇది ఎందుకో కార్యరూపం దాల్చలేదు. ఆ తరువాత కూడా బాలయ్య తన వారసుడిని పరిచయం చేసే బాధ్యతల్ని దర్శకుడు క్రిష్ కి అప్పగించబోతున్నారంటూ వార్తలు షికారు చేశాయి. లెజెండ్ సినిమా చిత్రీకరణ సమయంలో కూడా మోక్షజ్ఞని బోయపాటి శ్రీను పరిచయం చేసే అవకాశం వుందంటూ వార్తలు వినిపించాయి కూడా కానీ అవి ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. అదంతా ఒట్టి పుకారే నని అంతా కొట్టి పడేశారు. కానీ తాజాగా మోక్షజ్ఞ తెరంగేట్రం చేయబోతున్నాడంటూ మళ్లీ వార్తలు మొదలయ్యాయి. ఇటీవల మోక్షజ్ఞ 27లోకి వచ్చేయడంతో ఇదే అతనికి సరైన సమయమని వచ్చే ఏడాది అతన్ని హీరోగా పరిచయం చేయడం ఖాయమని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ఇటీవల బాలయ్యకు అఖండతో బ్లాక్ బస్టర్ హిట్ ని అందించిన బోయపాటి శ్రీను... మోక్షజ్ఞని పరిచయం చేసే బాధ్యతల్ని తీసుకున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం వుందని తెలుస్తోంది.బబన్నీతో బోయపాటి ఓ సినిమా చేయాలనే ప్రయత్నాల్లో వున్నారు. అయితే అది ప్రస్తుత పరిస్థితుల్లో సెట్స్ పైకి రావడానికి మరి కొంత సమయం పట్టే అవకాశం వుండటంతో దర్శకుడు బోయపాటి శ్రీను తన తదుపరి చిత్రాన్ని మోక్షజ్ఞ తో చేయబోతున్నాడట. బాలయ్య కూడా బోయపాటి విషయంలో సుముఖం గా వుండటంతో త్వరలోనే మోక్షజ్ఞ తెరంగేట్రానికి సంబంధించిన ప్రకటన రానుందని తెలుస్తోంది.

## జక్కన్న లెక్కలకు సెట్ అయితేనే ... ?



జక్కన్న ముద్దు పేరు దర్శక ధీరుడు అభిమానులు ఇచ్చిన బిరుదు. ఎస్ ఎన్ అంటూ ఇంటి పేరుని వెంటబెట్టుకుని వరస సక్సెస్ లను కొట్టే ఒంటి పేరే రాజమౌళి. ఆయనతో సినిమా అంటే ఎవరికైనా దశ తిరిగినట్లే. హిట్ కోసం వాచిపోయేవారికి కూడా సక్సెస్ టేస్ట్ చూపించి ఫుల్ మీల్స్ ఇచ్చే కెపాసిటీ ఆయన సొంతం. కానీ ఆయనతో ఓర్చుకోవాలి. చాలా నేర్చుకోవాలి. మారిపోయే క్యాలండర్లను అసలు చూడకూడదు జక్కన్న చెక్కుడుకి అరిగి కరిగి అందమైన శిల్పంగా మారితేనే ఇక చరిత్రలో నిలిచిపోయే బ్లాక్ బస్టర్ దక్కుతుంది.రాజమౌళి ఇప్పటి దాకా చేసిన సినిమాలు డజన్ పైదాటి మాత్రమే ఉంటాయేమో. అందులో ఎక్కువ చేసింది ఎవరూ అంటే జూనియర్ ఎన్టీయార్ పేరు మొదట చెప్పుకోవాలి. ఆయన వరసగా నాలుగు సినిమాలు చేశారు. అంటే జక్కన జూనియర్ ల మధ్య బాడింగ్ ఎంత బాగా కుదిరిందో మరి. ఇక రామ్ చరణ్ రెండు సార్లు చేస్తే ప్రభాస్ రెండు సార్లు చేశారు. మిగిలిన వారు అంతా ఒక్క సారికే ముచ్చట తీర్చుకున్నారు. ఇక రాజమౌళి బాహుబలి తరువాత ఆలిండియాలోనే నంబర్ వన్ డైరెక్టర్ అయిపోయాడు. రాజమౌళితో మొదట సినిమాలు చేయడానికి ఇష్టపడని వారంతా కూడా ఇపుడు తమతో చేయాలని అడుగుతున్నారు. ఇక రాజమౌళి తాను ఫలానా హీరోతో సినిమా చేస్తానని వెంటబడి అడిగిన రోజులు కూడా ఉన్నాయి. కానీ నాడు ఏ కారణం చేతనో కాంబినేషన్ కుదరని వారు ఇపుడు మన కాంబోలో మూవీ రావడంలేదు అంటున్నారు.కానీ ఇక్కడ అర్థం చేసుకోవాల్సింది ఏంటి అంటే రాజమౌళి కథను ప్రేమిస్తారు దాన్ని బట్టే హీరో. ఆ హీరో కూడా తనతో అన్ని విధాలుగా మౌల్డ్ అయి సుదీర్ఘ కాలం ట్రావెల్ అయ్యే వారై ఉండాలి. ఇక సీనియర్లు కానీ ఇతర బిజీ హీరోలు కానీ అయితే జక్కన్న లెక్కల్లో తేడాలు వచ్చేస్తాయి. అందుకే ఆయన చాలా తెలివిగా వినయంగా నేను హ్యాండిల్ చేయలేను అని చెప్పేస్తారు.లేటెస్ట్ గా అన్ స్టాపబుల్ షోలో స్వయంగా సీనియర్ హీరో బాలయ్య మన కాంబో ఎపుడు అని ఫ్యాన్స్ అడుగుతున్నారు అంటే దానికి రాజమౌళి మీతో చేయాలంటే టెన్షన్ వచ్చేస్తుంది సర్ అని తెలివిగా చెప్పేసి తప్పించుకున్నాడు అంటున్నారు. ఇక రాజమౌళి చేసే హీరోల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉంటారని అంటున్నారు.ఇక రాజమౌళి స్టార్టింగ్ లో ఒకటి రెండు సినిమాలు స్టార్స్ తో చేయకపోవచ్చు కానీ ఇపుడు మాత్రం ఆయన కచ్చితంగా పాన్ ఇండియా అప్పీల్ ఉన్నవారినే చూసుకుంటున్నారు అని తెలుస్తోంది. ఇక రాజమౌళి పాన్ ఇండియా లెవెల్ డైరెక్టర్ కాక ముందు టాలీవుడ్ లో ఒక సీనియర్ నటుడు తన వారసుడితో సినిమా చేయమని అడిగారట. కానీ తరువాత చేద్దామని రాజమౌళి చెప్పడంతో ఆ కాంబో ఈ రోజుకీ కుదరలేదని చెబుతారు. ఇక అల్లు అర్జున్ లాంటి వారు కూడా రాజమౌళి తో కలసి పనిచేయాలని చూస్తున్నారు. టాలీవుడ్ లో పవన్ కళ్యాణ్ తో రాజమౌళి మూవీ ఉంటే బాగుంటుంది అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. మరో వైపు మెగాస్టార్ రాజమౌళి చేయాలని కోరుకునేవారు ఉన్నారు. కానీ రాజమౌళి మాత్రం తన లెక్కలు తనకు ఉన్నాయని చెబుతున్నారు కాబట్టి చాలా కాంబోలు సెట్ అవుతాయాలేదా అంటే కాలమే జవాబు చెప్పాలి. మొత్తానికి రాజమౌళి తానే చెప్పుకున్నట్లుగా ఒకనాడు అవకాశాల కోసం చాలా మందిని కలిశారు ఇపుడు ఆయనతో పనిచేయడానికి చాలా మంది చూస్తున్నారు. సో ఆయన ఎంత హైట్స్ కి వెళ్ళారు అన్నది కనుక అంచనా వేసుకుంటే హీ ఈజ్ గ్రేట్ అనిపించకమానదు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com